

# మూసి వాగును పరిశీలించిన కలెక్టర్


బీబీనగర్, ఆగస్టు 8 ప్రభాతవార్త:

2వ పేజీలో..

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 09, ఆగస్టు 2025 16 పేజీలు







# రక్షా బంధన్ విడదీయలేని.. అనుబంధం

- సోదరులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్ష
- రాఖీ పౌర్ణమి గురించి పురాణాల్లో పలు కథలు
- ద్రౌపది, శ్రీకృష్ణుల అనుబంధం ఆదర్శనీయం
- ఇంద్రాణి ప్రోత్సాహం ఆదర్శప్రాయం ప్రత్యేక బస్సులు నడుపుతున్న ఆర్టీసీ
- నేడు రక్షాబంధన్ పర్వదినం

**సోదర, సోదరీ మణులది రక్త సంబంధం**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)/చిట్యాల రూరల్

ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో రాఖీ పౌర్ణమి జరుపుకుంటారు. సోదర సోదరీమణుల మధ్య అనురాగాలు, ఆప్యాయతలు, అనుబంధాలను గుర్తుచేస్తుంది రాఖీ పౌర్ణమి. సంవత్సరంలో ఒకరోజు సోదరీమణులు ఎక్కడ ఉన్నా తమ సోదరుల వద్దకు చేరుకొని రాఖీలు కట్టి అక్కాచెల్లెళ్ల, అన్నదమ్ముల అనుబంధాన్ని చాటుకుంటారు. కానుకలు సమర్పిస్తారు. తమ సోదరులు మంచి స్థాయిలో ఉండాలని కోరుకుంటారు. స్వీట్లు అందజేస్తారు. సోదర, సోదరీమణుల మధ్య అనుబంధం రక్త సంబంధం. ఎక్కడ ఉన్నా, ఎంత దూరంలో ఉన్న అనురాగం, అనుబంధాలను కొనసాగిస్తూనే ఉంటారు. గ్రామాల్లో రాఖీ పౌర్ణమి హడావుడి ప్రారంభమైంది. ఎక్కడ చూసినా రకరకాల, రంగురంగుల రాఖీలతో కూడిన దుకాణాలు దర్శనమిస్తున్నాయి.

2 లో..

# ఆర్టీసీ బస్‌స్టేషన్‌పై.. మంత్రి ఉత్తమ్ ఫోకస్

- కోదాడ, హుజూర్నగర్ నూతన బస్ స్టేషన్‌ల నిర్మాణానికి 20.41 కోట్లు మంజూరు
- రెండు నియోజకవర్గాల్లో బస్ స్టేషన్లను వినియోగంలోకి తీసుకు రావాలని ఆదేశం
- మోడల్ బస్ స్టేషన్‌గా రూపుదిద్దుకోనున్న కోదాడ బస్ స్టేషన్
- ఆగస్టు 15 శంకుస్థాపనకు ముహూర్తం ఖరారు....?

హుజూర్ నగర్ (గరిడేపల్లి), ప్రభాతవార్త

కోదాడు, హుజూర్నగర్ నియోజకవర్గంలోని నూతన బస్ స్టేషన్ల నిర్మాణం, నిరుపయోగం ఉన్న బస్ స్టేషన్లను వినియోగంలోకి తీసుకురావడంపై రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఫోకస్ పెట్టారు. దీనిలో భాగంగా కోదాడలో నూతనంగా నిర్మించే బస్ స్టేషన్ కోసం 16. 89 కోట్లు, హుజూర్నగర్‌లో నూతనంగా నిర్మించే బస్ స్టేషన్ కోసం 3.52 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులు మంజూరై కూడా 8 నెలలు అయింది. కొన్ని కారణాలతో బస్ స్టేషన్ల నిర్మాణపు పనుల ప్రారంభంపై జాప్యం జరుగుతూ వస్తుంది. ఈ విషయంపై మంత్రి ఉత్తమ్ ప్రత్యేక దృష్టి పెట్టి ఎట్టి పరిస్థితుల్లో ఆరు నెలల్లో కోదాడ, హుజూర్నగర్ పట్టణాల్లో నూతన బస్ స్టేషన్లను ఆధునిక హం గులతో నిర్మించాలని సంబంధిత ఆర్టీసీ అధికారులను ఆయన ఆదేశించారు. ఇటీవల హైదరాబాదులో కోదాడు, హుజూర్నగర్ నియోజకవర్గ అభివృద్ధి పనులపై జరిగిన సమీక్ష సమావేశంలో ఆర్టీసీ అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. కోదాడు, హుజూర్నగర్ లో నూతన బస్ స్టేషన్లను ప్రయాణికులకు అవసరమైన అన్ని వసతులు ఉండే విధంగా రూపుదిద్దుకోనున్నాయి. దీంతో పాటు ఈ రెండు నియోజకవర్గాల్లోని






2 లో..

## రక్షాబంధన్ విడదీయలేని అనుబంధం

దుకాణాలన్నీ రాఖీల అమ్మకాల కొనుగోలుతో రద్దీగా మారాయి. నేడు రాఖీ పౌర్ణమి ఆనందోత్సవాలతో, ఘనంగా, అనుబంధం, ఆప్యాయంతో జరుపుకొనున్నారు. రాఖీ పౌర్ణమిని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి, జంధ్యాల పౌర్ణమి అని పిలుస్తారు. సోదరులకు సోదరీమణులు ప్రేమ సూచకంగా రాఖీ కట్టడం ఈ పండుగ ప్రాధాన్యత. రాఖీ అనగా రక్షణ బంధం. తమ సోదరులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ రాఖీలు కడతారు. ఉపనయనం అయినవారు రాఖీ పౌర్ణమి రోజు పాత జంధ్యాన్ని తీసివేసి కొత్త జంధ్యాన్ని ధరిస్తారు. గాయత్రి పూజ చేసుకొని నూతన యజ్ఞోపవీతాన్ని వేసుకుంటారు. రాఖీ పౌర్ణమి ఎందుకు జరుపుకుంటారు అనేదానికి పురాణాలు, ఇతిహాసాలు పలు రకాల కథలను తెలపడం జరిగింది. పూర్వం దేవతలకు, రాక్షసులకు మధ్య పుష్కరకాలం యుద్ధం సాగింది. యుద్ధంలో ఓడిపోయిన దేవతల రాజు దేవేంద్రుడు నిర్వీరుడై తన పరివారం అంతటినీ కూడగట్టుకొని అమరావతిలో తలదాచుకున్నారు. భర్త నిస్సహాయతను గమనించిన ఇంద్రాణి తరుణోపాయం ఆలోచించింది. రాక్షస రాజు అమరావతిని దిగ్బంధనం చేస్తున్నాడని తెలుసుకొని భర్త దేవేంద్రుడికి సమరం చేసేందుకు ఉత్సాహాన్ని కల్పించింది. అదే రోజు శ్రావణ పౌర్ణమి కావడంతో పార్వతీ పరమేశ్వరులను, లక్ష్మీనారాయణ లను పూజించి రక్షాను దేవేంద్రుడు చేతికి కడుతుంది. గమనించిన దేవతలంతా వారు పూజించిన రక్షాలను తీసుకువచ్చి ఇంద్రుడికి కట్టి పంపుతారు. సమరంలో గెలిచిన ఇంద్రుడు తిరిగి త్రిలోక ఆధిపత్యాన్ని పొందాడు. శచీ దేవి ప్రారంభించిన రక్షాబంధనం నేడు రాఖీ పండుగగా జరుపుకుంటారని పురాణాలు పేర్కొన్నాయి. రాఖీ పౌర్ణమి చరిత్రను పరిశీలిస్తే పలు కథలు ఉన్నాయి. ద్రౌపది, శ్రీకృష్ణుని బంధాన్ని తెలుసుకోవచ్చు. ఇతిహాసాల ప్రకారం చూస్తే ద్రౌపది, శ్రీకృష్ణుల అన్నా చెల్లెల అనుబంధం అత్యంత గొప్పదిగా చెప్పవచ్చు. శిశుపాలుడని శిక్షించే క్రమంలో సుదర్శన చక్రాన్ని ప్రయోగించిన కృష్ణుడి చూపుడు వేలుకు రక్తం ధారగా కారుతుంది. గమనించిన ద్రౌపది తన పట్టు చీర కొంగు చింపి వేలికి కట్టు కట్టింది. అందుకు కృతజ్ఞతగా ఎల్లప్పుడూ అండగా ఉంటానని శ్రీకృష్ణుడు ద్రౌపదికి హామీ ఇచ్చాడు. అంతేకాకుండా దుశ్శాసనుడి దురాగతము నుండి ఆమెను కాపాడాడు. దీని ప్రకారం రాఖీ పౌర్ణమి జరుపుకోవడం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. మరొక కథను పరిశీలిస్తే శ్రీమహావిష్ణువు బలిచక్రవర్తి కోరిక మేరకు అతనితోపాటు పాతాళంలోనే ఉండిపోతాడు. శ్రీ మహాలక్ష్మి ్మ వెళ్లి బలిచక్రవర్తికి రక్షాబంధనం కట్టి తన భర్తను వైకుంఠనికి తీసుకెళ్తుంది. దీంతో రక్షాబంధన్ కి ప్రాధాన్యత ఏర్పడింది. అలెగ్జాండర్ భార్య, పురుషోత్తముడు కథ కూడా రక్షాబంధన్ ప్రాధాన్యతను తెలియజేస్తుంది. హయగ్రీవ అవతారం కూడా రక్షాబంధనం ప్రాముఖ్యతను తెలియజేస్తుందని పురాణాలు చెబుతున్నాయి. రాఖీ పౌర్ణమి రోజు సోదరీమణులు తమ సోదరుల ఇళ్లకు వెళ్తారు. ముందుగా కుంకుమ బొట్టు పెడతారు. గంధం కూడా పెడతారు. ఆ తర్వాత శ్లోకం చదివి రాఖీ కడతారు. సోదరుడిని ఆశీర్వదిస్తూ అక్షింతలు వేస్తారు. హారతి కూడా ఇస్తారు. స్వీట్లు తినిపిస్తారు. బహుమతులు, కానుకలు సమర్పిస్తారు. ఈ విధంగా రాఖీ పౌర్ణమి వేడుకలను జరుపుకుంటారు. సోదరీమణుల సహకారంతో ఎంతో మంది సోదరులు తమ జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదిగారు. ఉన్నత స్థాయికి ఎదగటానికి సహకరించిన, ప్రోత్సహించిన సోదరీమణులను గుర్తు చేసుకుంటారు. ప్రత్యేక బస్సులు నడుపుతున్న ఆర్టీసీ వరుసగా మూడు రోజులు సెలవులు రావడం శుక్రవారం వరలక్ష్మీ వ్రతం, శనివారం రాఖీ పౌర్ణమి, ఆదివారం సెలవు దినం కావడంతో ఆర్టీసీ అధికారులు ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి ప్రత్యేక బస్సులను నడుపుతున్నారు. ప్రయాణికుల సౌకర్యం నిమిత్తం బస్సులను నడుపుతున్నట్లు ఆర్టీసీ అధికారులు పేర్కొన్నారు. రాఖీ పౌర్ణమి కి వివిధ ప్రాంతాల నుండి తమ సోదరులకు రాఖీలు కట్టేందుకు సోదరీమణులు రానున్న నేపథ్యంలో వారి సౌకర్యార్థం అదనపు ట్రిప్పులను నడుపుతున్నారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఈ సర్వీసులు నడుపుతున్నారు. ఈనెల 8 నుంచి 11 వరకు ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ఏడు ఆర్టిసి డిపోల ద్వారా 536 అదనపు ట్రిప్పులను నడిపేందుకు నిర్ణయించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి హైదరాబాదుకు కూడా ఎక్కువమంది వెళ్లి వస్తుంటారు. ఈ క్రమంలో ఆర్టీసీ అధికారులు ట్రిప్పుల సంఖ్యను పెంచారు. రిజర్వేషన్ సౌకర్యం కూడా కల్పించారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల నుండి ప్రయాణించేందుకు వీలుగా బస్సులను అందుబాటులో ఉంచారు. సూర్యాపేట డిపో నుంచి ఎక్కువగా 152 ట్రిప్పులు నడుపుతున్నారు. అతి తక్కువగా నార్కెట్పల్లి డిపో నుంచి 32 అదనపు ట్రిప్పులు నడుపుతున్నారు.

ప్రయాణికులు తిరుగు ప్రయాణంలో కూడా ఇబ్బందులు పడకుండా ట్రిప్పులను నడిపేలా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకున్నారు. కోదాడ డిపో నుంచి 35 అదనపు ట్రిప్పులు, సూర్యాపేట డిపో నుంచి 152, యాదగిరిగుట్ట డిపో నుంచి 142, నార్కెట్పల్లి డిపో నుంచి 32, దేవరకొండ డిపో నుంచి 71, మిర్యాలగూడ డిపో నుంచి 68, నల్లగొండ డిపో నుంచి 64 అదనపు ట్రిప్పులు నడుపుతున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## మూసి వాగును పరిశీలించిన కలెక్టర్

బీబీనగర్, ఆగస్టు 8 ప్రభాతవార్త:

భారీ వర్షాలతో మండల పరిధిలోని రుద్రవెల్లి మూసి వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నది. జిల్లా కలెక్టర్ హనుమంతరావు శుక్రవారం ఉదయం పూసి వాగును పరిశీలించారు. భారీ వర్షాలతో మూసి వాగు ఉధృతంగా ప్రవేశించడంతో ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వై శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు ఇబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ అవార్డుల కోసం ధరఖాస్తుల ఆహ్వానం

*భూపాలపల్లి, ఆగస్టు08, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రభుత్వ జిల్లా, మండల పరిషత్, కస్తూర్బా గాంధీ, ఆదర్శ పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు, స్పెషల్ ఆఫీసర్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు 2025 ఎంపిక కోసం అర్హత కలిగిన వారు ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి యం రాజేందర్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 9న నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అవార్డుల కోసం ఈనెల 23లోపు రెండు ప్రతుల ప్రతిపాదనలు పంపాలని కోరారు.

## వెంకటేశ్వర ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు

*భూపాలపల్లి, ఆగస్టు08, ప్రభాతవార్త*

భూపాలపల్లి మంజూర్‌నగర్‌లోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారంను పురస్కరించుకొని సామూహిక శ్రీ వరలక్ష్మి మాత వ్రతంను ఆలయ అర్చకులు శ్రీహిమాన్స్ త్రివేది ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ, ఆలయ ధర్మకర్త గండ్ర వెంకటరమణారెడ్డి,గండ్ర జ్యోతి దంపతులు, భక్త జనులు అధిక సంఖ్యలో పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం రక్షాభందన్ పురస్కరించుకొని మాజీ ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డికి భక్తులు రాఖీ కట్టి రక్షాభందన్ కార్యక్రమంను వైభవంగా నిర్వహించారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

*భూపాలపల్లి, ఆగస్టు08, ప్రభాతవార్త*



ఇల్లు కాలిపోయి సర్వం కోల్పోయిన నిరుపేద కుటుంబానికి ప్రోఫేసర్ జయశంకర్ ఫౌండేషనన చైర్మన్ అయితి మారుతి ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు. భూపాలపల్లి మండలంలోని నాగారం గ్రామానికి చెందిన బెల్లంకొండ రమేష్ కుటుంబం కూలీ పనిచేసుకుంటూ ముగ్గురు పిలల్ని పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ మూలంగా గుడిసెల కాలిపోయి సర్వం కోల్పోయారు. ఈ విషయం తెలుసుకున్న ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి శుక్రవారం వారి కుటుంబా న్ని పరామర్శించి వారి పిల్లలకు బట్టలు, 25 కిలోల బియ్యం, రెండు వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబాల జగదీష్, మిడిదొడ్ల రఘు, అంబాల శ్రీకాంత్, బెల్లంకొండ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్ స్టేషన్లపై.... మంత్రి ఉత్తమ్ ఫోకస్...

(మొదటి పేజీ తరువాయి..)

నేరేడుచర్ల, గరిడేపల్లి, మేళ్లచెరువు ఇతర మండల కేంద్రాల్లో నిరుపయోగంగా మారిన బస్ స్టేషన్లను వినియోగంలోకి తీసుకొచ్చేందుకు ఆర్టీసీ అధికారులు అవసరమైన చర్యలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. నేరేడుచర్ల బస్ స్టేషన్ అన్ని వసతులు ఉన్నప్పటికీ పట్టణానికి కొంచెం దూరంలో ఉండటం తో నిరుపయోగంగా మారింది. మండల కేంద్రమైన గరిడేపల్లిలో మాత్రం అందరికీ అందుబాటులో బస్ స్టేషన్ ఉన్నప్పటికీ నిరక్ష్యంల్ల కారణంగా నిరుపయోగంగా మారింది. రెండు మూడు రోజుల్లో ఆర్టీసీ అధికారులు వచ్చి ఈ బస్సు స్టేషన్లను పరిశీలించి వినియోగంలోకి తీసుకొచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటారని తెలిసింది. ప్రస్తుతం కోదాడు లో ఉన్న బస్ స్టేషన్ 5 ఎకరాలకు పైగా స్థలంలో నిర్మించి ఉంది. హుజూర్నగర్ లో సుమారు 4 ఎకరాల్లో బస్టాండ్ నిర్మించి ఉంది. ఈ రెండు బస్ స్టేషన్లను పూర్తిగా తొలగించి నూతనంగా బస్ స్టేషన్లను నిర్మించనున్నారు. దీనికోసం ఆధునిక హంగులతో కూడిన డిజైన్ ను ఆర్టీసీ అధికార యంత్రాంగం మోడల్ బస్ స్టేషన్లుగా తీర్చిదిద్దేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. కోదాడ పట్టణంలో నిర్మించే అధునాతన బస్ స్టేషన్ లో ప్రయాణికుల సౌకర్యం కోసం ఏసీ వెయిటింగ్ రూమ్, బేబీ కేర్ ఫీడింగ్ రూమ్, పార్కింగ్, క్యాంటీన్ తోపాటు ప్రత్యేకమైన వసతులను ఏర్పాటు చేయనున్నారు. దీంతోపాటు బస్ స్టేషన్ ద్వారా ఆర్టీసీకి ఆదాయం సమకూర్చుకునే దిశగా కమర్షియల్



కాంప్లెక్స్ కూడా నిర్మించే ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది. బస్ స్టేషన్ లో మొత్తం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయనున్నారు. ఇక హుజూర్నగర్ బస్ స్టేషన్ నిర్మాణం కూడా అధునాతన హంగులతో ఏర్పాటు చేయను న్నారు. ప్రస్తుతం ఉన్న బస్ స్టేషన్ ను పూర్తిగా తొలగించి దాని స్థానంలో నూతన బస్ స్టేషన్ నిర్మాణం చేపట్టనున్నారు. రెండు నియోజక వర్గంలో అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా అవసరమైన పనులను చేపడుతున్న దానిలో భాగంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కోదాడు, హుజూర్నగర్ పట్టణాల్లో అధునాతన బస్ స్టేషన్ల నిర్మాణానికి ప్రాధాన్యత కల్పించారు. గత ఏడాది మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి పర్యటించిన సమయంలో ఈ రెండు పట్టణాల్లో అధునాతనమైన బస్ స్టేషన్లను నిర్మించేందుకు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నిర్ణయం తీసు కున్నారు. అనంతరం అవసరమైన నిధులను మంజూరు చేసినప్పటికీ పనులు ప్రారంభం కాలేదు. ఇటీవల హైదరాబాదులో జరిగిన రివ్యూ మీటింగ్ లో ఈ రెండు బస్ స్టేషన్ల నిర్మాణం వెంటనే చేపట్టాలని అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆర్టీసీ అధికా రులను ఆదేశించారు. దీంతో ఆరు నెలల్లో కోదాడు, హుజూర్నగర్ పట్టణంలో ఆధునిక హం గులతో కూడిన బస్ స్టేషన్లు పూర్తికానున్నాయి. ఈ రెండు బస్ స్టేషన్లు పూర్త యితే రెండు నియో జకవర్గాల్లోని ప్రయా ణికులు అం దరికీ ఎంతో ఉప యోగ కరంగా మార ను న్నాయి. ఈనెల 15 వ తేదీన ఈ రెండు బస్ స్టేషన్ల నిర్మా ణం మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేయిం చేందుకు ఆర్టీసీ అధికార యంత్రాంగం రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

ఒకవేళ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి షెడ్యూల్ కుదరని పక్షంలో మరో తేదీని ప్రకటించి శంకుస్థాపన కార్యక్ర మాన్ని చేపట్టేందుకు సిద్ధపడుతున్నట్లు తెలిసింది.

### ఆర్టీసీ ఆర్ఎం జాన్ రెడ్డి వివరణ :

కోదాడ, హుజూర్నగర్ పట్టణాల్లో ఉన్న బస్ స్టేషన్ల ను తొలగించి వాటి స్థానంలో కొత్త బస్ స్టేషన్లు నిర్మించనున్నట్లు ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆర్టీసీ ఆర్ఎం కొనతం జాన్ రెడ్డి తెలిపారు. దీనికోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గంలో నిరుపయోగంగా ఉన్న బస్ స్టేషన్లను పరిశీలించి వాటిని పునరుద్ధరించేందుకు అవసరమైన చర్యలు తీసుకొనున్నట్లు తెలిపారు.

కోదాడు, హుజూర్నగర్ పట్టణాల్లో నూతన బస్ స్టేషన్ల నిర్మాణానికి ఇంకా డిజైన్ పూర్తి కాలేదని త్వరలోనే రాష్ట్రస్థాయి అధికారుల ఆధ్వర్యంలో డిజైన్ పూర్తి చేస్తే త్వరలో బస్ స్టేషన్ల నిర్మాణపు పనులను ప్రారంభించే అవకాశం ఉన్నట్లు తెలిపారు.

# నల్గొండలో ఘోర రోడ్డు ప్రమాదం

## ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి , మరొకరికి తీవ్ర గాయాలు

### నల్గొండ రూరల్ ఎస్సై సైదా బాబు వెల్లడి

**నల్గొండ రూరల్, ఆగస్టు 08, ప్రభాతవార్త:** నల్గొండ మండలంలోని గిరకబావి గూడెం గ్రామ శివారు సమీపంలోశుక్రవారం సుమారు 12:15 గంటల సమయంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఎస్సై సైదా బాబు తెలిపిన వివరాల ప్రకారం: రాఖీ పండుగ సందర్భంగా హైదరాబాద్ నుండి నల్లగొండ కి ద్విచక్ర వాహనంపై వస్తున్న నల్గొండ పట్టణం సాగర్ రోడ్ లోని ముత్యాలమ్మ కాలనీకి చెందిన గంటెకంపు నాగరాజు (26) సంవత్సరాలు, అతని తమ్ముడు గంటెకంపు మణికంఠ (24) సంవత్సరాలు నల్గొండ మండలంలోని గిరకబావి గూడెం గ్రామ శివారుకి వచ్చేసరికి ఎదురుగా టిఔ39గని0166 నెంబర్ గల డీసీఎం డ్రైవర్ తన వాహనాన్ని అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టగా బండిని నడుపుతున్న గంటెకంపు నాగరాజు అక్కడికక్కడే మృతి చెందారు.



ఈ ప్రమాదంలో అతని తమ్ముడు మణికంఠ కు కుడి కాలు కుడి చేయి విరిగినది. పై విషయంలో మృతుని తల్లి గంటెకంపు అరుణమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని నల్లగొండ రూరల్ ఎస్సై సైదా బాబు గారు తెలియజేశారు.

# నేరాలు-దారుణాలు

## సుతారి కూలి మృతి

*ప్రభాతవార్త కేతేపల్లి ఆగస్టు 8*



కేతేపల్లి మండలం కొత్తపేట గ్రామాని కి చెందిన చందుపట్ల తిరుపతమ్మ (45) ఇందిరా గాంధీ సెంటర్లో చోటు చేసుకుంది, ప్రతిరోజు కూలి పనికివస్తూ ఉంది, శుక్రవారం కూలీ పనికి వచ్చింది తోటి కూలీలతో మాట్లాడుతూ ఒక్క సారిగా కుప్పకూలి పడి పోయింది, అప్పటికే ఆమె మృతి చెందింది, గుండెపోటుతో మృతి చెందినట్లు తోటి కార్మికులు చెప్తున్నారు, భర్త ఒక కూతురు ఉన్నట్లు తెలుస్తుంది అందరూ మహిళలు శ్రావణ శుక్రవారం తన సౌభాగ్యాలు ఉండాలని వరలక్ష్మి వ్రతం చేస్తుంటే కానీ ఆమె మరణంతో తోటి కూలివారికి విషాద ఛాయలు అలుముకున్నాయి, అందరు కూలీలు కంటతడి పెట్టినారు.

## మాజీ సి ఎల్ పి నేతకీ వినతి పత్రం

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఆగస్టు 8*



నాగార్జునసాగర్ ఉద్యమ కారుల సంఘం ఆధ్వర్యంలో పెద్దలు మాజీ సీఎల్పీ నాయ కులు కుందూరు జానారెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేసిన ఉద్యమకారులు ఈ సందర్భంగా ఉద్యమకారులను ఉద్దేశించి జానారెడ్డి మాట్లాడుతూ నాగార్జున సాగర్ లో ప్రభుత్వ స్థలాలు ఏమైనా ఉంటే ఉద్యమ కారులకు ఇవ్వడానికి ఎలాంటి అభ్యంతరం లేదని లేనిచో వేరే మండలం లోనైనా నాగార్జున సాగర్ నియోజకవర్గంలో ఉన్నటువంటి ఉద్యమకారులకు 250 గజాల స్థలాన్ని తప్పకుండా ఇప్పించే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు ఉద్యమకారులు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాయితి జానకి రెడ్డి మాజీ కౌన్సిలర్ హిరే కార్ రమేజీ సభావత్ చంద్రమౌళి సిరికొండ మధు చరక యాదగిరి మంగళగిరి వెంకోజీ తదితరులు పాల్గొన్నారు

## మహాత్మ జ్యోతి పూలే గురుకుల అధ్యాపకుడికి డాక్టరేట్

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఆగస్టు 8*



మహాత్మ జ్యోతిబాపూలే బిసి గురుకుల డిగ్రీ కళాశాలలో ఇంగ్లీష్ అధ్యాపకుడు కే.మహేందర్ కు ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాధవి లత, అధ్యాపక బృందం మాట్లాడుతూ పాలమూరు ఆణిముత్యం మహేందర్ కు డాక్టరేట్ రావడం సంతోష కరమన్నారు. ఆయన చేసిన పరిశోధన అంశం ఏ స్టడీ ఆన్ ద ప్రాబ్లమ్స్ ఫేసుడ్ బై ట్రైబల్ స్టూడెంట్స్ ఇన్ లెర్నింగ్ ఇంగ్లీష్ అందుకుగాను డాక్టరేట్ పొందడం జరిగింది.ఈ సందర్భంగా మహేందర్ ను అధ్యాపక బృందం అభినందించి సన్మానించారు.

## ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

**హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 8:** అనుముల మండలంలో, హాలియా మున్సిపాలిటీ లోని సాయి మందిరం, రామాలయం, స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాలు శుక్రవారం సామూహిక వరలక్ష్మి వ్రతాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో మహిళలు శ్రీ వరలక్ష్మి దేవి వ్రత పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించుకుని స్వామి వార్లను దర్శించుకున్నారు. కొంతమంది మహిళలు తమ ఇళ్లలో వరలక్ష్మి వ్రతం నిర్వహించే అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. ఐ ఆలయాల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను



## విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించాలి: డిఇఓ

*హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 8:*



విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి అన్నారు. శుక్రవారం హాలియా మున్సిపాలిటీ లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను మధ్యాహ్న భోజన సమయంలో ఆయన ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థు లకు నాణ్యమైన హైజీనిక్ ఆహార పదార్థాలను భోజనాన్ని సరఫర చేయాలని స్పెషల్ ఆఫీసర్ హైమావతికి సూచించారు. అదే విధంగా స్టోర్ రూమ్, కిచెన్ రూమ్, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అనంతరం పాఠశాల సిబ్బందితో సమావేశమై విద్యార్థుల ప్రగతిని సమీక్షిస్తూ విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ హైమావతి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: ఎస్సై సాయి ప్రశాంత్

*హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 8:*



వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని హాలియా ఎస్సై సాయి ప్రశాంత్ అన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు మిషన్ ఆర్ఆర్ఆర్ రోడ్ సేఫ్టీ ప్రోగ్రాం లో భాగంగా శుక్రవారం అనుముల మండలం కొత్తపల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి కుమారి మంజుల సి పి ఆర్ పద్ధతిని ప్రదర్శించి అవగాహన కల్పించారు. అదే విధంగా గ్రామ రహదారి భద్రత కమిటీని ఏర్పాటు చేసి ట్రాఫిక్ క్రమశిక్షణ, ప్రమాద నివారణ పై పలు సూచనలు చేశారు. అనంతరం పోలీస్ జాగృతి కళాజాతర బృందం సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజలకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నల్లగొండ డి టి ఆర్ బి హెడ్ కానిస్టేబుల్ రాజు, హాలియా స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ అబ్బగోని యాదయ్య, పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిరోజు డ్రైడేగా పాటించాలి

**: జిల్లా వైద్యాధికారి శ్రీనివాస్**

**చిట్యాల, ఆగస్టు 8, ప్రభాతవార్త** ప్రతిరోజు డ్రైడే గా పాటిస్తూ దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ల్యాబ్, ఫార్మసీ రికార్డులను పరిశీలించారు. మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం గ్రామంలో డెంగీ కేసు నమోదైన ఇంటిని పరిశీలించారు. ఈ సీజన్ లో ప్రతిరోజు డ్రై డే గా పాటించి దోమలను నివారించి, సీజనల్ వ్యాధులకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఆయన వెంట జిల్లా టీబి కంట్రోల్ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డి ఎం ఓ ప్రదీప్, డాక్టర్లు ఈసం వెంకటేశం, సామాజిక ఆరోగ్య అధికారి నర్సింగరావు, అనిల్, శివాని తదితరులున్నారు.

## యాదగిరి రావు మృతదేహానికి చిరుమర్తి నివాళి

*చిట్యాల రూరల్, ఆగస్టు 08, ప్రభాతవార్త :*



చిట్యాల మండలంలోని వెంబాయి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు పొనుగోటి యాదగిరి రావు అనారోగ్యంతో మృతిచెందాడు. శుక్రవారం విషయం తెలుసుకున్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట జనగాం నర్సింహ గౌడ్, కూరెళ్ల లింగస్వామి, భోగరి నర్సింహ తదితరులు ఉన్నారు.

## నాగార్జునసాగర్ డ్యాం సూపరింటెండెంట్ చీఫ్ ఇంజనీర్ గా మల్లికార్జున రావు

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఆగస్టు 8**



నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పనిచేస్తున్న వెంకట మల్లికార్జున రావు ఐ !!సి ఏ డి ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ ఆదేశాల మేరకు ఎనిమిదో తేదీ నుండి సూపరిం టెండెంట్ చీఫ్ ఇంజనీర్ గా పదవి బాధ్యతలు స్వీక రించారు. ప్రస్తుతము ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు. పూర్తి బాధ్యత లు ఇచ్చినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుత ఇంచార్జ్ నుంచి పూర్తి బాధ్యతలు చేపట్టిన మల్లికార్జున రావు కి సిబ్బంది ధన్యవాదములు తెలిపారు

## మహిళా రైతు కూలీలకు లంచ్ బ్యాగుల పంపిణీ

**హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 8:** అనుముల మండలం మారేపల్లి గ్రామానికి చెందిన మహిళ రైతు కూలీలకు బుసిరెడ్డి ఫౌండేషన్ ఛైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి సహకారంతో శుక్రవారం మారపల్లి యాదయ్య లంచ్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ దేవస్థానం ఛైర్మన్ మందే కొండలు, కుంచెం శివయ్య, మారేపల్లి క్రాంతి, రామగిరి మల్లేష్, గడిద నాగేష్,వింజమూరు ముత్తయ్య, గాయం పాక బుజ్జయ్య, భీమ్లా, జావిద్, ఫౌండేషన్ సభ్యులు మరియు మారేపల్లి మహిళా రైతు కూలీలు తదితరులు పాల్గొన్నారు.

### పదవ తరగతి మెమో పోయినది

పగిళ్ల లక్ష్మి తండ్రి ముత్తయ్య గ్రామం చీకటి మామిడి, మండలం మునుగోడు, జిల్లా నల్గొండ గారికి చెందిన ఒరిజినల్ పదవ తరగతి మెమో కళ్యాణ లక్ష్మి దరఖాస్తు చేయుట కోసం చండూరు మండలం రిజిస్ట్రేషన్ ఆఫీస్ కి వెళ్లి తిరిగి వచ్చే క్రమంలో మార్గం మధ్యలో పడిపోయినది. దొరికినవారు ఎక్కడుండి ఫోన్ నెంబర్ 6304 301712 కు సంప్రదించగలరని మనవి.

## మా కుటుంబానికి ఏ హాని జరిగినా వారిదే బాధ్యత

కోదాడ, ఆగస్టు 8, ప్రభాతవార్త :



తనకు గాని, తన కుటుంబానికి గాని ఏ హాని జరిగినా గింజల రమణారెడ్డి, వెంపటి వెంకటేశ్వరరావులది బాధ్యత అని స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం ఆయన రైస్ మిల్లు ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా గింజల రమణారెడ్డి, వెంపటి వెంకటేశ్వరరావులు నా వ్యాపార సంస్థలను, విద్యాసంస్థలను భ్రష్టు పట్టించే విధంగా అసత్య ప్రచారాలు, నిందారోపణలు చేస్తూ నన్ను పలు రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. వారికి ఉన్న సమస్య ఏమిటో పరిష్కరించుకోమని పలుమార్లు అవకాశాలు ఇచ్చినా వారు సమాధానమివ్వకపోగా, తమకు అన్యాయం జరిగిందంటూ ప్రచారాలకు మాత్రమే పరిమితమయ్యారన్నారు. వారు పరిష్కార దిశగా రాకపోవడంతో తాను వారి ఇద్దరినీ గురు, శుక్రవారాలలో బహిరంగ చర్చకు రావాలని పత్రికా ముఖంగా కోరానన్నారు. రెండు రోజులలో ఇరువురు బహిరంగ చర్చకు రాకపోవడం విచారకరం. దీంతో వారికి నా వల్ల ఎలాంటి నష్టము, ఇబ్బంది కలగకున్నప్పటికీ నన్ను సమాజంలో దెబ్బతీసేందుకే అసత్య ప్రచారాలు, కుట్రలు చేస్తున్నారని భావిస్తున్నానన్నారు. వారి ఆగడాలకు పరాకాష్ట నాపై, నా కుటుంబ సభ్యులపై భౌతిక దాడులు చేసి, హత్యా ప్రయత్నం చేయడమన్నారు. వారిరువురూ బహిరంగ చర్చకు రానందున భవిష్యత్తులో నాపై అసత్య ప్రచారాలు, నిందారోపణలు చేయవద్దని, నా వ్యాపార సంస్థలకు విద్యాసంస్థలకు ఎలాంటి ఆటంకాలు కలిగించవద్దని, వారి వ్యవహార శైలి మార్చుకోవాలని కోరుతున్నానన్నారు. భవిష్యత్తులో నాకు గాని, నా కుటుంబానికి గాని ఎలాంటి ఇబ్బందులు, హాని జరిగినా వారిరూవూరు బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు .

## భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం

మునగాల ఆగస్టు 8 ప్రభాతవార్త

మునగాల మండల పరిధిలోని పలు గ్రామాల్లో వరలక్ష్మి వ్రతం మహిళలు ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. వరలక్ష్మి వ్రతం సందర్భంగా ఇండ్లలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. మహిళలు అత్యధిక సంఖ్యలో పూజా సామాగ్రి ఏర్పాటు చేసుకొని కుంకుమ పూజ ఏర్పాటు చేశారు. శుభాలు కలగాలని, కుటుంబ సభ్యులు అంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. పిండి వంటలు, పండ్లు, వస్త్రాలు అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఉపవాస దీక్షలు చేపట్టారు. గ్రామాల్లో రాఖీ పౌర్ణమి ముందు రోజు వరలక్ష్మి వ్రతం కావడంతో ఇంటికి వచ్చిన ఆడపడుచుల తో సందడి వాతావరణం నెలకొంది.

## మునగాల ఇన్చార్జి తహసిల్దారుగా జి చంద్రశేఖర్

మునగాల ఆగస్టు 8 ప్రభాతవార్త



మునగాల ఇంచార్జ్ తాసిల్దారుగా జి చంద్రశేఖర్ పదవి బాధ్యతలు శుక్రవారం చేపట్టినట్లు తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పనిచేసిన తాసిల్దార్ రామకృష్ణారెడ్డి బదిలీపై సూర్యపేట జిల్లా కలెక్టరేట్కు వెళ్లినట్లు తెలిపారు. మండలంలోని రెవెన్యూ సమస్యలు పరిష్కారం కోసం తనవంతుగా కృషి చేయనున్నట్లు తెలిపారు. భూభారతిలో రైతుల సమస్యలు పరిష్కారం జరుగుతుందన్నారు.

## వెల్ఫేర్ బోర్డు నిధులు కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలి

మునగాల ఆగస్టు 8 ప్రభాతవార్త

వెల్ఫేర్ బోర్డు నిధులను కార్మికుల సంక్షేమం కొరకు ఖర్చు చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మునగాల భవన నిర్మాణ కార్మిక సంఘం 5వ మండల మహాసభ సందర్భంగా కలకోవా, జగన్నాథపురం, నరసింహుల గూడెం, రేపాల, సీతనగారం, విజయ రాఘవపురం, గ్రామాలలో కరపత్రాల ద్వారా ప్రచారం చేస్తూ ఆయా గ్రామాలలో భవన నిర్మాణ కార్మికులు కు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేబర్ కోడ్ అమలుకు వ్యతిరేకంగా కార్మికుల హక్కుల సాధన కోసం నాలుగు లేబర్ కోడ్ రద్దుకై కార్మిక వర్గం సిద్ధం కావాలని అన్నారు. భవన నిర్మాణ , ఇతర నిర్మాణ రంగ కార్మికుల కోసం వసూలు చేసిన సేస్ నిధులను వారికోసం వినియోగించకుండా ఇతర ఖాతాలోకి మళ్లించడం సరి అయినది కాదని అన్నారు. నిర్మాణ రంగా కార్మికుల ప్రయోజనాలు కోసం వారి నిధులను వారికే ఖర్చు పెట్టాలని కోరినారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గంట వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు షేక్ దస్తగిరి, సెంట్రింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు కోలా ఆంజనేయులు, మండల కార్యదర్శి నాగేంద్రబాబు, అల్లి నాగరాజు, వెంకటేశ్వర్లు, అయ్యన్న, రమేష్, వెంకయ్య, వీరబాబు, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధులపై అవగాహన

నడిగూడెం, ఆగస్టు 8, ప్రభాతవార్త:



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు, అ ధ్యా ప కు ల కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డి. విజయ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి చంద్రశేఖర రాజు, హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, కలరా అంటు వ్యాధుల వ్యాప్తికి కారణాలు వాటి నివారణకు చిట్కాలను సవివరంగా వివరించడం జరిగింది. వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపద్యంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మీరు నిల్వ ఉండకుండా దోమలు పుట్టకుండా చూసుకోవాలన్నారు. మీరు నిల్వ ఉంటే వెంటనే తొలగించాలన్నారు. కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమ అధికారులు డాక్టర్ జాన్ పాషా, కర్నాటి శ్రీధర్ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## బీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం, ఆగస్టు 8, ప్రభాతవార్త:



అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ బ్యాంకులు కల్పిస్తున్న ఇన్సూరెన్స్ లను సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్(ఎల్ డి ఎం)నాగ ప్రసాద్ అన్నారు. శుక్రవారం నడిగూడెం మండలం సిరిపురం, వల్లాపురం గ్రామాలకు చెందిన వట్టికూటి శ్రీనివాస్ , బత్తులవీరమ్మ ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమ యోజన పథకంలో 436 రూపాయిల ప్రీమియం చెల్లించారు. గత జూన్ నెలలో అనారోగ్యంతో చనిపోయారు. మృతుల కుటుంబ సభ్యులకు 2,00,000రూపాయల విలువైన 2 చెక్కులను సూర్యాపేట జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ నాగప్రసాద్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ఎస్బిఐ సిరిపురం బ్యాంక్ మేనేజర్ దినేష్ కుమార్ ఎంపీడీఓ మల్సూర్, ఏ ఎస్ ఐ శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు సతీష్, మల్లారెడ్డి, విఓఎ రామయ్య, ఫీల్డ్ అసిస్టెంట్స్ వెంకన్న, నాగరాజు విడ్స్ సీసీ నాగరాజు , ఆర్థిక అక్షరాస్యత కేంద్రం నడిగూడెం కౌన్సిలర్స్ లక్షీ ్మనారాయణ, ఉదయ్, కోటేశ్వరరావు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సహాయక చర్యలతో తప్పిన వరద ముప్పు

నడిగూడెం, ఆగస్టు 8, ప్రభాతవార్త:



గురువారం అర్ధరాత్రి మండల కేంద్రమైన నడిగూడెంలో భారీ వర్షం కురవడం తో ఎగువ నుండి దిగువ వర్షపునీరు వస్తుండడంతో సమస్య ను ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడంతో సాయక చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ఆదేశించారు . అప్పటికప్పుడే జెసిబి సహాయంతో నడిగూడెం ఎస్సీ కాలనీ వద్ద నడిగూడెం రత్నవరం గ్రామాల ప్రధాన రహదారి కి గండి పెట్టించి ఊరు మీదకు వర్షపు నీరు రాకుండా గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కాకుండా లోతట్టుప్రాంత ప్రజల అప్రమత్తం చేసి కిందికి వరద నీరు వెళ్లే విధంగా సమస్య పరిష్కరించారు కోదాడ మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్. నడిగూడెం చౌదరి చెరువు అలుగు పోయటం పొలాల నుండి నీరు రావడంతో ఉదయం వరద ఉధృతి కావడం లో తట్టు ప్రాంతాలైన ఎస్సీ కాలనీ బీసీ కాలనీకి నీరు ఎక్కువగా చేరుతుండడంతో అప్రమత్తమై గ్రామ సెక్రటరీకి సమాచారం ఇచ్చి రెండు జెసిబి లు తెప్పించి నీటి ప్రవాహాన్ని కిందికి వెళ్లే విధంగా రోడ్లకు గండి పెట్టించి నీరు ఆగే ప్రాంతాల వద్ద చెట్లను తొలగించి నీటిని దిగువ చెరువుకు మళ్ళించారు. రాత్రిపూట అప్రమత్తమైన చైర్మన్ తిరుపతమ్మ సుధీర్, అధికారులు వరద నీరు ఊరు మీదకు రాకుండా చూసి గ్రామంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా చేసిన మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తిరుపతమ్మ సుదీర్ ని గ్రామస్తులు అభినందించారు. ప్రస్తుతము వరద ప్రవాహం కూడా తగ్గింది. ఎలాంటి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. లేనిపక్షంలో బీసీ ఎస్సీ కాలనీలో జలమయమయే అవకాశం ఉండడంతో గట్టెక్కించారు. సమయానికి స్పందించడంతో సమస్య పరిష్కారమైంది. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఉమా గ్రామస్తులు దున్న లింగయ్య, కొత్తపల్లి వంశీ , లంజపల్లి రవి, ఆగస్టు , ఎలుగూరి నాగరాజు, ఎలుగూరి వెంకన్న , దాసరి నాగేష్ , గంటెపంగు విజయ్, సమద్ , దున్న శ్రీకాంత్ , దున్న శ్రీను, కలకొండ లక్ష్మయ్య , ఆనంద్ , దున్న రవి , మురుకునూతల సైదులు, మామిడి రామకృష్ణ , బెల్లంకొండ నవీన్ , వినోద్ , సందీప్ రవి, తదితరులు పాల్గొన్నారు.




## భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం

నడిగూడెం, ఆగస్టు 8, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో వరలక్షీ ్మ వ్రతం మహిళలు ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. గృహాలను శుభ్రం చేసుకుని గుమ్మాలకు మామిడి తోరణాలను కట్టి వరలక్షి ్మ దేవతను పూజిస్తూ వ్రతం చేపట్టారు. వేకువ జామున తలంటు స్థానాలను ఆచరించి వ్రతానికి కావలసిన సామాగ్రిని ఏర్పాటు చేసుకొని కలశాన్ని పెట్టి భక్తిశ్రద్ధలతో వరలక్షీ ్మ వ్రతం చేపట్టారు. శుభాలు కలగాలని, కుటుంబ సభ్యులు అంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. పిండి వంటలు, పండ్లు, వస్త్రాలు అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఉపవాస దీక్షలను ఆచరించారు. నడిగూడెం, బృందావనపురం, సిరిపురం, వల్లపురం, రామచంద్రపురం, తెల్లబెల్లి తదితర గ్రామాలలో వేడుకలు ఘనంగా జరిగాయి. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## సోదర భావానికి ప్రతీక రక్షాబంధన్ వేడుకలు

నడిగూడెం, ఆగస్టు 8, ప్రభాతవార్త:



స్థానిక శ్రీ సాయి పబ్లిక్ స్కూల్లో శుక్రవారం నిర్వహించిన రక్షాబంధన్ వేడుకలు ఆకట్టుకున్నాయి చిన్నారుల మధ్య సోదర భావం పెంపొందించేందుకు రాఖీ పండుగ దోహదం చేస్తుందని పాఠశాల ప్రిన్సిపల్ బుస్సా సులోచన, కరస్పాం డెంట్ బుస మహేష్ లు అన్నారు. రాఖీ పండుగను పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థిని విద్యా ర్థులచే రాఖీలు కట్టించారు. సాంప్రదాయబద్ధంగా బాలికలు రాఖీలు తీసుకొని రాగా బాలురకు రాఖీలు కట్టి స్వీటు తినిపించి ఆశీర్వాదం తీసుకొనడం ఆకట్టు కుంది. పండుగల యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలియపరిచేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. కార్యక్ర మంలో ఉపాధ్యాయులు సైదులు, రాంబాబు, లక్షి ్మ, రజియా , మల్లికా స్వప్న , జ్యోతి , వైదేహి, త్రివేణి వీర కుమారి , నాగమణి, సాజిదా, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షంతో అలుగు పోస్తున్న చెరువులు





నడిగూడెం, ఆగస్టు 8, ప్రభాతవార్త:

మండలంలో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి చెరువులు అలుగు పోస్తున్నాయి. రెండు మూడు గంటల పాటు వర్షం దంచి కొట్టింది. నడిగూడెం చౌదరి చెరువు, సారంగేశ్వర చెరువులు నిండి శుక్రవారం అలుగు పోశాయి. దీంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. సాయంత్రానికి నీటి ప్రవాహము కొంతమేరకు తగ్గింది. చౌదరి చెరువు వరద నీరు అలుగు ద్వారా నడిగూడెం ఎస్సీ, బీసీ కాలనీలో గృహాల్లోకి ప్రవహించకుండా తగిన చర్యలు తీసుకున్నారు. అధికారులు స్పందించి ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. వరద నీటికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా చూశారు. అదేవిధంగా రత్నవరం, చాకిరాల, రామాపురం ఊర చెరువులు కూడా వర్షానికి నిండి అలుగు పోశాయి. ఆయా గ్రామాలలో వరద నీరు వ్యవసాయ భూములపై ప్రవహించటంతో వేసిన నాట్లన్నీ మునిగిపోయాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. తిరిగి మరల నాట్లు వేయాల్సిన పరిస్థితి నెలకొంది. నడిగూడెం, రామాపురం, చాకిరాల, శ్రీరంగాపురం, తెల్లబెల్లి, సిరిపురం తదితర గ్రామాలలో వేసిన వరి నాట్లన్నీ నీట మునిగాయి. రైతులకు పెట్టుబడి పెరగనుంది. తిరిగి కరిగట్టు చేసి నాట్లు వేయాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ఒక్కసారిగా కురిసిన భారీ వర్షానికి వీధులన్నీ జలమయమయ్యాయి. చెరువులన్నీ జలకళను సంతరించుకున్నాయి. ఈ సంవత్సరం రైతులకు చెరువుల కింద రెండు పంటలు పండనున్నాయి. సాగర్ ఎడమ కాలువ కింద కూడా రైతులకు రెండు పంటలు సాగు చేసుకునే అవకాశం కలిగింది. వారం రోజులు గా ఎండ తీవ్రత ఉక్కపోతతో అల్లాడుతున్న జనానికి కురిసిన భారీ వర్షం ఊరటనిచ్చింది. ప్రజలంతా ఉపశమనం పొందారు. వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది.

## ఘనంగా వరలక్ష్మి వ్రతం, రక్షాబంధన్ వేడుకలు

తుర్కపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త



తుర్కపల్లి మండల కేంద్రంలోని పడాల ముత్యాలు మెమోరియల్ హై స్కూల్లో శుక్రవారం సాంస్కృతిక దైనందిన కార్యక్రమాల్లో భాగంగా వరలక్ష్మీ వ్రతం, రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ పిల్లలకు మన సంస్కృతి సంప్రదాయాలను నేర్పించడంలో పాఠశాలలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు సామాజిక స్పృహ కు అవసరం అవుతాయని ఇందులో భాగంగా మనమందరం మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, భాగ్య, కల్పన, అనూష, నాని ,స్వాతి, కల్పన, సునీత, లక్ష్మి, భవాని ,రాధిక ,రజిత, స్వప్న,శైలజ, సంధ్య, రేవతి, స్వాతి, అరుణ, రాధిక ,చిత్ర ,సారిక, హసీనా, పాల్గొన్నారు

## వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఐ

మునగాల ఆగస్టు 8 ప్రభాతవార్త

తెలంగాణ వ్యాప్తంగా రానున్న మూడు రోజులు విస్తారంగా వర్షాలు కురువనున్న నేపథ్యంలో మండల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ప్రవీణ్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షం కారణంగా ప్రయాణ సమయంలో వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉన్నందున పరిమిత వేగంతో నడపాలని సూచించారు. చెట్ల కింద, పాడైన భవనాల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదన్నారు. వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు కరెంట్ వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్స్ ముట్టుకోవద్దన్నారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాల్వలు, నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్దకు వెళ్లవద్దన్నారు. నదులు, వాగుల్లోకి చేపల వేటకు వెళ్లవద్దని తెలిపారు. పిల్లలను, వృద్ధులను ఒంటరిగా బయటకు పంపవద్దన్నారు. పోలీస్ శాఖ 24 గంటల పాటు అప్రమత్తంగా ఉంటుందని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కి కాల్ చేయాలని ఎస్సై మండల ప్రజలకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో కల్వర్టుల పరిసర ప్రాంతంలో ఉండవద్దని కోరారు. యువకులు చెరువులు వాగుల్లో చేపలు పట్టేందుకు వెళ్ళావద్దన్నారు.

## భారీ వర్షాల వల్ల జాగ్రత్తలు పాటించాలి





హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 8 ప్రభాతవార్త

ఇటీవల హుజూర్‌నగర్ పట్టణంతోపాటు ఇతర ప్రాంతాలలో కురుస్తున్న వర్షాల వల్ల ప్రజలు జాగ్రత్తలు పాటించి మురికి నీరు నిల్వ ఉండకుండా అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులు తెలిపారు. శుక్రవారం హుజూర్‌నగర్ పట్టణంలోని 18వ వార్డులో సిఎస్ఐ చర్చి నుంచి లింగగిరి మెయిన్ రోడ్డు వరకు మురికి కాలువల్లో ఉన్న పేరుకుపోయిన చెత్తను, బురదను జెసిబి సహాయంతో తొలగించారు. వర్షాల వల్ల కురిసిన నీరు మురికి కాలువల ద్వారా సాఫీగా వెళ్లేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే పట్టణంలో ఇంటింటికి 5 మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించి వాటిని పంపిణీ చేయడంతోపాటు వివరాలను నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మేరిగ అశోక్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ రాజేశ్వర్, మాజీ జడ్పీటిసి గల్లా వెంకటేశ్వర్లు, చింతిర్యాల నాగయ్య, మీసాల శరత్, మున్సిపల్ సిబ్బంది సీతారాములు, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, మున్సిపల్ జవాన్లు, వివిధ కాలనీల వాసులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నియంత్రణకు సహకరించాలి

హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 8 ప్రభాతవార్త

ప్లాస్టిక్ రహిత హుజూర్‌నగర్‌గా మార్చేందుకు వ్యాపారస్తులు, హోటల్ యజమానులు సహకరించాలని మున్సిపల్ శానిటరీ ఇన్స్‌పెక్టర్ మేరిగ అశోక్ అన్నారు. శుక్రవారం ప్లాస్టిక్ వినియోగం, వాడకం విషయంలో హో టల్ యజమానులకు అవగాహన నిర్వహించారు. ఆహార పదార్థాలు వేడిగా ఉన్న సమయంలో ప్లాస్టి క్ పేపర్లు, కవర్లు వాడటంతోపాటు టీ తాగేందుకు పేపర్ కప్‌లు ఉపయోగించడం వల్ల క్యాన్సర్, ఇతర జీర్ణాశయ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తె లిపారు. హోటల్ యజమానులు టిఫిన్లకు మోదుగు, తామర, అరిటాకులు, బయోడిగ్రేడబుల్ కవర్లు మాత్రమే వాడాలని తెలిపారు.

## సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు

తుర్కపల్లి ,ఆగస్టు 8 ప్రభాతవార్త

సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లను అందించడం జరుగుతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని శ్రీ ఉమా అన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూతుర్కపల్లి మండలానికి సబ్సిడీపైబ్యాటరీ ఆపరేటర్ స్ప్రేయర్స్ 75, పవర్ నాప్ సాక్ స్ప్రేయర్స్ 12, రోటవేటర్స్ 4, సీడ్ కమ్ ఫర్టీ డ్రిల్ 1, ట్రాక్టర్ కి సంబంధించిన పరికరాలు 3,బ్రష్ కట్టర్ 1,పవర్ టిల్లర్ 1స్ట్రా బెయిలర్ 1, పరికరాలు మంజూరైనవి పెద్ద రైతులకు 40!! సబ్సిడీ పై, చిన్న రైతులు, చిన్న సన్న కారు రైతులకి 50!! సబ్సిడీ పై వీటిని అందజేయడం జరుగుతుందని అన్నారు. అవసరమైన రైతులు దరఖాస్తు తో పాటు, భూమి పాసుబుక్ జిరాక్స్ , ఆధార్ కార్డు జిరాక్స్, పరికరాలు అయితే ఆర్సీ జిరాక్స్ ,పాస్ ఫోటో తీసుకొని రాగలరని కోరారు. ఈనెల 14వ తేదీ వరకు చివరి అవకాశం అని తెలిపారు

## సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలి



తుర్కపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త

ఆగస్టు 19 నుండి 22 వరకు మేడ్చల్ జిల్లాలో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర నాల్గవ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1925 డిసెంబర్ 24న ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ నాటినుండి నేటి వరకు నిరంతరం పేద ప్రజల పక్షాల నిలబడి పోరాడుతూ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పార్టీ సిపిఐ పార్టీ అని పేదల పక్షాన నిలబడేది ఎర్రజెండా పార్టీ మాత్రమేనని అన్నారు. ప్రపంచంలో అత్యంత శ్రమజీవులు శ్రామికులు కలిగిన పెద్ద పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని ప్రపంచంలో ఏ దేశంలోనైనా కమ్యూనిస్టులు ఉంటారని గుర్తు చేశారు కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్ లాంటి ఇతర బూర్జువా పార్టీలు వారి ప్రాంతాలకు పరిమితమయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ ,జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లెం కృష్ణ ,ఎండి ఇమ్రాన్, మండల కార్యదర్శి సిల్వేరు దుర్గయ్య, సహాయ కార్యదర్శి గుంటుపల్లి సత్తయ్య, నాయకులు కలకొండ సత్యనారాయణ, మోత్కుపల్లి రాములమ్మ ,ధరావత్ నిమ్మ ,రేణుక, సుగుణ, సురేష్ పాల్గొన్నారు

## కురుస్తున్న వర్షాలపై సమీక్ష సమావేశం



.ఆలేరు ఆగస్టు 8 ప్రభాతవార్త

ఆలేరు మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల దృశ్య మండల స్థాయి అధికారులతో తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వి. ఆంజనేయులు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వర్షాలకు ఎక్కడైనా రోడ్లు గాని భవనాలు కానీ నివాస గృహాలు కానీ చెరువులు కానీ గుంటలు గాని దెబ్బతిని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ముందస్తుగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా స్కూల్లో అంగన్వాడీ సెంటర్లు ఏవైనా పాతవి ఉన్నట్లయితే విద్యార్థులను గ్రామపంచాయతీ భవనాలకు గాని లేదా ఇతర ప్రభుత్వ భవనాల గాని మార్చాలని అన్నారు. సీజన ల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త పడాలని ప్రజలందరూ జాగ్రత్త పడేవిధంగా అన్ని శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ సమావేశం లో ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఎస్సై వినయ్ ఏఈ ఇరిగేషన్ విజయ్ కుమార్, ఎం పి ఓ అనురాధ, సిహెచ్ఓ శోభారాణి, ఏపీఎం సత్యనారాయణ, అంగన్వాడి సూపర్వైజర్ ఆండాలు, ఏఈఓ శివ కుమార్, ఇతరులు పాల్గొన్నారు

## వైభవంగా శ్రావణ శుక్రవార అభిషేకములు

మేళ్లచెరువు ఆగస్ట్ 8 ప్రభాతవార్త





స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసి యున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వ రస్వామి, ప్రియా నగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంతోపాటు అన్ని గ్రామాల్లో, అన్ని దేవాలయాల్లో శ్రావణ మాసోత్స వాలకార్యక్రమాలలో భాగంగా శ్రావణ శుక్రవార అభిషేకములు, సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు, మంగళ హారతులు, దైవ నామస్మరణ భజనలు, కీర్తనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, ఆరాధనలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్ శ ర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజివెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్‌కుమారాచార్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో శ్రీవరలక్ష్మి వ్రతములు

మేళ్లచెరువు ఆగస్ట్ 8 ప్రభాతవార్త



మండలకేంద్రమైన మేళ్లచెరువులో, అన్ని గ్రామాలలో శ్రావణ శుక్రవారం వందలాది మంది భక్తులు తమ తమ ఇండ్లలో శ్రీవరలక్ష్మి వ్రతములు భక్తి శ్రద్ధల తో నిర్వహించి బంధుమిత్రులకు ఘనంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. కన్నులపండువగా దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, పలు దైవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## ఐడియల్ స్కూల్‌లో రాఖీల ఉత్సవం



మేళ్లచెరువు ఆగస్ట్ 8 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులోగల ఐడియల్ ఉన్నత పాఠశాలలో శ్రావణ శుక్రవారం సందర్భంగా రాఖీల ఉత్సవం విద్యార్థులంతా ఘనంగా కన్నుల పండువగా జరుపుకున్నారు. పాఠశాలలో గల బాలికలందరు సోదరభావంతో బాలురకు రాఖీలు కట్టి రాఖీ ఉత్సవాన్ని సాంప్రదాయంగా నిర్వహించుకున్నా రు. బాలికలందరు బాలురను అన్నయ్య తమ్ముడు పిలుచుకుంటూ రాఖీల ఉత్సవాన్ని సోదరభావంతో, ఆప్యాయలతో జరుపుకున్నారు.

## పుర వీధుల పరిశుభ్రత పట్ల శ్రద్ధ చూపాలి

మేళ్లచెరువు ఆగస్ట్ 8 ప్రభాతవార్త



మండలకేంద్రమైన మేళ్లచెరువులో శుక్రవారం పురవీధుల పరిశుభ్రత, శానిటేషన్ కార్యక్రమాలను ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో పురవీధుల, మురికి కాలువల పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, దోమలను పూర్తి స్థాయిలో నిర్మూలించాలని అన్నారు. గ్రామాల ప్రజలంతా గ్రామ పరిశుభ్రతకు సహకరించాలని కోరారు. దోమల వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నా యని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఇంటిలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇచ్చి దోమలను నివారించాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో గ్రామ కార్యద ర్శి మహ్మద్ అబ్దుల్ ఫరీద్‌తోపాటు గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఢిల్లీలో బిసిల దీక్ష రేవంత్‌రెడ్డి హైడ్రామా....

మర్రిగూడ,8ఆగష్టు,ప్రభాతవార్త:



42శాతం బిసి రిజర్వేషన్ కులగణాల పేరుతో కాంగ్రెస్‌పార్టీ బిసిలను మోసం చేస్తుందని బిసిలను మభ్యపెట్టడానికే ఢిల్లీలో మీటింగ్‌లు నిర్వహించారని బిఆర్ఎస్ జిల్లా నాయకుడు చెరుకు లింగంగౌడ్ అన్నారు.రాహుల్ గాంధీ ప్రధాని అయ్యాక బిసిలకు 42శాతం రిజర్వేషన్ ఇస్తామని అంటున్న రేవంత్‌రెడ్డి మరోసారి బిసిలను మోసం చేయడానికి ఢిల్లీలో మీటింగ్ పెట్టారని అన్నారు.ముందు కామారెడ్డి డిక్లరేషన్ తెలంగాణలో బిసి హక్కులను అమలు చేయాలన్నారు.బిసిలను మోసం చేస్తే ఊరుకునేదిలేదని ఒక ప్రకటనలో ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రావుల వెంకటేష్‌గౌడ్,శ్రీనివాస్‌గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడి నియామకం

హుజూర్ నగర్ టౌన్, ఆగస్టు 8, ప్రభాత వార్త :



తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టి.జే.ఏ) నియోజకవర్గంలోని మేళ్ల చెరువు మండల అధ్య క్షుడిగా కొమ్ము మహేష్ ను నియమిస్తూ హు జూర్ నగర్ పట్టణంలోని టీజేఏ జిల్లా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా నియామక పత్రాలు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా టీజేఏ జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా మాట్లాడు తూ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు నియోజకవర్గం లో మేళ్ల చెరువు మండల అధ్యక్షుడిగా మహేష్ ను నియమించడం జరిగిందన్నారు. మేళ్లచెరువు మండలంలో టీజేఏ పూర్తి కార్యవర్గ కమిటీని ఏర్పాటు చేయడం తోపాటు రాష్ట్ర యూనియన్ కి సహా య సహకారాలు అందిస్తూ జర్నలిస్ట్ సమస్యల పోరాటానికి మద్దతు తెల పాలన్నారు. టి.జే.ఏ మేళ్ల చెరువు మండల అధ్యక్షుడు కొమ్ము మహేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో టీజేఏ మండల అధ్యక్షుడిగా నియ మించిన జిల్లా కమిటీ అధ్యక్షుడు షేక్ సైదా కు, టీజేఏ వ్యవస్థాపక అధ్యక్ష లు ఉప్పల లక్ష్మ ణ్ కు టీజేఏ అధ్య క్షులు కదిరి వెంకట రమణరావు కు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉక్కల్ కర్ రాజేం దర్ నాథ్ కు కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో టీజేఏ సూర్యాపేట జిల్లా కమిటీ కోశాధికారి కొత్తపల్లి మధు సూదన్, జిల్లా ఎగ్జి క్యూటివ్ మెంబర్ కొల్లోజు నాగేంద్ర చారి, బయ్యారపు రవీంద్ర మండల అధ్యక్షులు కొండమీది నర సింహారావు పాల్గొన్నారు

## వైభవంగా వరలక్ష్మి వ్రతం

చిలుకూరు ఆగస్టు 10 ప్రభాతవార్త



మ్తండలంలోని వివిధ గ్రామాలలో దేవాల యాలలో మహిళలు సామూహిక వరలక్షి ్మ వ్రతాన్ని వైభవంగా జరుపుకున్నారు. చిలుకూరు మండలంలోని నారాయణపురం గ్రామంలో శ్రావణ శుక్రవారం శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో వరలక్షి ్మ వ్రతాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు చింతలపాటి వెంకటరమణ మూర్తి అమ్మవారికి అభిషేకం చేసి పూలతో అలంకరించి తదుపరి తీర్థప్రసాదాలుఅందజేశారు. ఆలయంలో కీర్తనలతో భజనలు చేశారు అనంతరం మహిళలు వాయినాలు ఒకరికొకరు ఇచ్చి పుచ్చుకున్నారు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి వరలక్షి ్మ వ్రతంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## చిలుకూరులో భారీ వర్షం: పొంగిన వాగులు

చిలుకూరు ఆగస్టు 10 ప్రభాతవార్త



చ్తిలుకూరు మండల కేంద్రంలో గురువారం రాత్రి రెండు గంటల పాటు ఏడ తిరపకుండా కురిసిన భారీ వర్షానికి చెరువులు. వాగులు. పూర్తిగా నిండి అలుగు పారాయి. అలుగు పోతున్న వద్ద నీళ్ల ఉధృతికి వాగులు పొంగి వాగుల వెంట ఉన్న పొలాల్లో ఇసుక మెట్టలు వేశాయి. చిలుకూరు కొత్తచెరువు నుంచి అంతర్గంగా వాగు ద్వారా నారాయణపురం చెరువుకు భారీగా వరద చేరింది. ప్రమాదాలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## మండల చేయూత పెన్షన్‌దారుల సమావేశం



మర్రిగూడ,8ఆగష్టు,ప్రభాతవార్త:

మంద కృష్ణ ఆదేశాలమేరకు మర్రిగూడ గ్రామంలో చేయూత పెన్షన్‌దారుల గ్రామ సమావేశంశుక్రవారం నిర్వహించారు.వికలాంగులకు రూ.6వేలు పెంచాలని,వృద్ధులు,వితంతువులు, ఒంటరి మహిళలు,ఇతర చేయూత పెన్షన్‌దారుల పెన్షన్లు రూ.4వేలకు పెంచాలని డిమాండ్‌తో మంద కృష్ణమాదిగ నడుపుతున్న పోరాటంలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు కోరారు.అనంతరం వికలాంగుల హక్కుల పోరాటసమితి ఆధ్వర్యంలో బట్లపల్లి,రాంరెడ్డిపల్లి గ్రామాల వికలాంగుల,చేయూతపెన్షన్‌దారుల కమిటీలు వేశారు.రాంరెడ్డిపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు వడ్డే వెంకటేష్,బట్టపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు గా మాదగోని నరసింహ కమిటీ వేయడం జరిగింది.కార్యక్రమంలో వికలాంగుల అధ్యక్షులు మేతరి రాములు,ప్రధాన కార్యదర్శి బొంత దశరథ,ఉపాధ్యక్షులు పొన్నం ఆంజనేయులు,సహాయ కార్యదర్శి మునుకుంట్ల రమేష్,ఎమ్మార్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లా తిరుమలేష్ మాదిగ,మండల అధ్యక్షుడు మలారపు రాజుమాదిగ,సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు

మర్రిగూడ,8ఆగష్టు,ప్రభాతవార్త:



కుదాబక్షిపల్లి గ్రామంలో ముదిరాజ్‌సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు శుక్రవారం సంఘంనాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముదిరాజ్‌సంఘం అధ్యక్షుడు జిలగోని వెంకటేష్,మత్స్యశాఖ అధ్యక్షుడు యాట యాదగిరి,కార్యదర్శి పొట్ట గిరి,ఉపాధ్యక్షుడు బట్టు రవి,డైరెక్టర్‌లు కారింగు శ్రీశైలం, సిరగోని జగన్నాథం,సంఘంసభ్యులు గణేష్,పొట్ట బుగ్గయ్య,సిరగోని వెంకటేష్,బట్టు శ్రీను, కారింగు నరసింహ,పొట్ట అశోక్,సిరగోని రమేష్,జిలగోని కిరణ్,కారింగు శివ,పిట్టల సాయి, పిట్టల యాదయ్య,తాండ్ర గణేష్,దాసరి శ్రీకాంత్,సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## డయాలసిస్ రోగులకు భోజన సదుపాయం..





మర్రిగూడ,8ఆగష్టు,ప్రభాతవార్త:

జిల్లా వైద్యాధికారి మాతృశ్రీ ఆధ్వర్యంలో మర్రిగూ ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ రోగులకు మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించారు.ఆసుపత్రిలో ప్రతిరోజు 11మంది వంతున మొత్తం 22మందికి మధ్యాహ్న భోజన సదుపాయాన్ని ప్రభుత్వం తరుపున కల్పించారు.ఒక్కో రోగికి నాలుగైదు గంటలవరకు చికిత్స ఉండటంతో ఇబ్బంది కలుగకకుండా భోజన సదుపాయం కల్పించడంపట్ల కలెక్టర్‌కు,వైద్య సిబ్బందికి రోగులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ శంకర్‌నాయక్,ఆరోగ్య మిత్ర గిరి యాదయ్య,ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించాలి

నాంపల్లి,8ఆగష్టు,ప్రభాతవార్త:

ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అన్నారు.శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కారంకోసం మండలంలోని పసునూరు గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రచారం జరిపి,ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 11 సంవత్సరాలుగా ప్రజా సమస్యలను పరిష్కరించకుండా భావోద్వేగాలను రెచ్చగొడుతూ విధ్వంస పాలన కొనసాగిస్తుందని,తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచినా ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు లేకపోవడంతో గ్రామాల్లో సమస్యలు పరిష్కారం కావడంలేదని,ఎన్నికలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు కృషి చేయాలని అన్నారు.




## అనుబంధాలను పంచుకునే పండుగ రక్షాబంధన్...



చండూరు,8ఆగష్టు,ప్రభాతవార్త:

గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం రాఖీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు రాష్ట్ర ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల బాలికలు బాలురకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. విద్యాసంస్థల చైర్మన్,ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డా.కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ అనుబంధాలను పంచుకునే పండుగ రక్షా బంధన్‌అని, అన్నదమ్ములు,అక్కాచెల్లెళ్ల అన్యోన్యతకు చిహ్నం రాఖీ పండుగ అన్నారు.ఈ పండుగలో సోదరీమణులు తమ సోదరుల చేతికి రాఖీ కట్టి,ఆశీర్వాదం పొందుతారని,తన చెల్లి,అక్కకు సోదరులు మంచిగిఫ్ట్ ఇస్తుంటారని తెలిపారు.రాఖీ పండుగ అంటే అన్నాచెల్లెళ్లకు, అక్కాతమ్ముళ్లకు చాలా ఇష్టమైన పండుగఅని అన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సరికొండ వెంకన్న,ప్రిన్సిపల్స్ భార్గవ్,పులిపాటి రాధిక,కందుల కృష్ణయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెయిన్‌బో పాఠశాలలో రాఖీ పౌర్ణమి వేడుకలు

కొండమల్లేపల్లి,8ఆగష్టు,ప్రభాతవార్త:

కొండమల్లేపల్లి పట్టణంలోని సాగర్‌రోడ్డులోగల రెయిన్‌బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం రాఖీ పౌర్ణమి వేడుకలను నిర్వహించారు.



విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి పాఠశాలకు వచ్చి రాఖీ వేడుకలను నిర్వహించారు.రాఖీ పండుగ అనేది సోదర సోదరీమణుల మధ్య ప్రేమ,అనురాగ బంధాన్ని తెలియజేస్తుందని పాఠశాల కరస్పాండెంట్ ఆనందరెడ్డి తెలిపారు.సోదరీమణులు తమ సోదరుల చేతికి రాఖీ కట్టి వారి ఆనందం,శ్రేయస్సు కోరుకుంటారని, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఆనందరెడ్డి,ప్రిన్సిపల్ ఫర్వీన్ సుల్తానా,బాలయ్య,యశ్వంత్,సుష్మ, శ్రీలత,శైలజ, నాగమణి,కళ్యాణి,విజయలక్ష్మి,నికిత,కీర్తి, ధనమ్మ,ధనలక్ష్మి, సరిత,ఎఫ్సీ బా,అనంతలక్ష్మి,సంధ్య,సువర్ణ,ఉమా,మాధవి,సుజాత,కావ్య, లలిత,శోభారాణి,సరస్వతి,స్వాతి,శోభారాణి పాల్గొన్నారు.

## టిబి ముక్త్ భారత్ అభియాన్

మర్రిగూడ,8ఆగష్టు,ప్రభాతవార్త:

టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం



మర్రిగూడ మండలంలోని టిబి పేషెంట్లకు పౌష్టికాహారాన్ని భారతి రంగా ఆర్గనైజేషన్ ఫర్ వెల్ఫేర్ ఆఫ్ సొసైటీ హైద్రాబాద్‌వారు డొనేట్ చేసిన న్యూట్రీషన్ కిట్స్‌ను సిహెచ్‌సి వైద్యాధికారి డా.శాలిని టిబి పేషెంట్‌లకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్టీఎస్ సైదులు,టిబి నోడల్ సూపర్వైజర్ ప్రేమ్‌కుమార్,నర్సింగ్ ఆఫీసర్ సత్య,ఎంపిహెచ్ఏ.అజయ్ పాల్గొన్నారు.

# అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక..రక్షాబంధన్

## ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్!!

## సౌమ్య విద్యామందిర్ లో ఘనంగా రక్షాబంధన్, వృక్షాబంధన్ వేడుకలు

**చిట్యాల రూరల్, ఆగస్టు 08, ప్రభాతవార్త :** ప్రపంచాన్నే కుటుంబంగా భావించే గొప్ప సంస్కృతి భారతీయ సనాతన ధర్మానిది అని ఎస్ వీఎం పాఠశాల ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్ అన్నారు. సోదర, సోదరీ బంధానికి ప్రతీకగా జరుపుకునే రాఖీ పండుగ, వృక్షాబంధన్ వేడుకలను చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ (ఎస్ వీఎం) పాఠశాలలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఉపాధ్యాయుల సమక్షంలో పాఠశాలలోని బాలికలందరూ నీవు నాకు రక్ష.. నేను నీకు రక్ష అంటూ బాలుర చేతికి రాఖీలు కట్టి, పరస్పరం మిఠాయిలు తినిపించుకొని శుభాకాంక్షలు చెప్పుకున్నారు. అనంతరం వృక్షాబంధన్ కార్యక్రమంలో భాగంగా పర్యావరణహితంగా తయారుచేసిన రాఖీలను పాఠశాల ఆవరణలోని చెట్లకు కట్టారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ విజయ్ కుమార్ మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనురాగానికి రక్షాబంధన్ పండుగ ప్రతీకగా నిలుస్తుందన్నారు. విద్యార్థుల మధ్య సోదర భావాన్ని పెంపొందించేందుకు గానూ పాఠశాలలో రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహించామని తెలిపారు. రాఖీ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. వృక్షాలు, మొక్కలు మనకు అన్ని విధాలుగా జీవితాన్నిస్తున్నాయని, అవి లేకపోతే మానవులకు మనుగడే లేదని విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి



మొక్కలకు రాఖీలు కట్టారు. మొక్కలను రక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. సాంప్రదాయాలను పాటించడంతో మానవత విలువలను పరిరక్షించుకోవచ్చున్నారు. చిన్నతనం నుంచి విద్యార్థులు మంచి ప్రవర్తన కలిగి సమాజంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మంచి, చెడును తెలుసుకొని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు బొడిగె రాణి, రుద్రారపు లావణ్య, ఈరమల్ల లూసిక, మునుకుంట్ల వేణు, బెల్లంకొండ రాజేశ్వరి, మునుకుంట్ల స్వాతి, సూరోజు హర్షిణి, మేడిపల్లి ఫాల్గుణ, విద్యార్థులు బోగ ఆనంది, జ్యోతి, ఇందు, సుప్రీత్, శివతేజ, ప్రణీత్, దివ్యశ్రీ, వర్షిత, కార్తీక్ రిషాకుమారి, కావ్య, సహస్ర, హన్సిక, శృతి, రిచిత, శ్రీరామ్ పలువురు పాల్గొన్నారు.




## మంచి కోరుకో...పండుగ చేసుకో

*చిట్యాల రూరల్, ఆగస్టు 08, ప్రభాతవార్త:*



చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ పాఠశాలలో పర్యావరణహిత రాఖీలు తయారు చేశారు. వారంతా రాఖీలు కట్టుకున్నారు. ఆకులు, పూల రెక్కలు, దూది, దారం ఉపయోగించి చేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్ వారిని అభినందించారు.

## ఓట్ల తొలగింపు పై సిపిఎం నల్ల జెండాలతో నిరసన

*చిట్యాల, ఆగస్టు 8, ప్రభాతవార్త*



బీహార్ రాష్ట్రంలో లక్షల ఓట్లు తొలగించడాన్ని ప్రజాస్వామ్య వ్యవస్థను ఖూనీ చేయడమే అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు అన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో నల్ల జెండాలు, బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగనున్న బీహార్ ఎన్నికల్లో తమకు అనుకూలంగా లేని ఓట్లను కేంద్రంలో అధికారం లో ఉన్న బీజేపీ పార్టీ,తమ అధికారాన్ని ఉపయోగించి లక్షల ఓట్లు తొలగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన ఎన్నికల కమిషన్ పై పలు అనుమానాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ,పట్టణ కార్యదర్శి బొబ్బిలి సుధాకర్ రెడ్డి, మండల పార్టీ నాయకులు ఐతరాజు నర్సింహా, మెట్టు నర్సింహా, ఐతరాజు యాదయ్య, గుడిసె లక్మినారాయణ,జిట్ట స్వామి, అక్కెనపల్లి నాగయ్య, కోనేటి రాములు, చంద్రమోళి,చిర్రబోయిన గట్టయ్య, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## విధ్యార్థులు లక్ష్యం దిశగా అడుగులు వేయాలి.....!!

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ....!!



**ప్రభాతవార్త కేతేపల్లి ఆగస్టు 8** ప్రతి విద్యార్థి లక్ష్యం దిశగా అడుగులు వేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు, శుక్రవారం నాడు కేతేపల్లి మండలం రాయపురం గ్రామంలో సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ వేడుకలో ముఖ్య అతిథిగా హాజరైయారు, ఈ కార్యక్రమంలో మార్కెట్కు చెర్మన్ గుత్తా మంజులమాధవ్ రెడ్డి,మాజీ యం.పి.టి.సి బొజ్జ సుందర్, కళాశాల ప్రిన్సిపాల్, కళాశాల సిబ్బందికి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నివాసంలో భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం

*నకిరేకల్, ఆగస్టు 08, ప్రభాతవార్త :*



పవిత్ర శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని నకిరేకల్ పట్టణంలోని ఎమ్మెల్యే వేముల వీరేశం నివాసంలో శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి వేముల పుష్ప సంప్రదాయబద్ధంగా కలశాన్ని ప్రతిష్టించి, పసుపు, కుంకుమలతో అలంకరించారు. మంగళహారతులు ఇచ్చి పూజలు చేసి, నైవేద్యం సమర్పించారు. స్త్రీమణులు సాంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని హారతులు ఇచ్చి, మంగళం పాటలు పాడారు. పూజ అనంతరం పాల్గొన్న వారికి ప్రసాదం పంపిణీ చేశారు. పండితులు వ్రత మహత్యాన్ని వివరిస్తూ వరలక్ష్మి వ్రతం ఆచరణతో కలిగే ఐశ్వర్యం, ఆరోగ్యం, సౌభాగ్యాలను వివరించారు. అనంతరం ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ వరలక్ష్మి వ్రతం సుఖసంతోషాలను, ఐశ్వర్యాన్ని ప్రసాదించే పవిత్రమైన వ్రతం. నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి అమ్మవారి ఆశీర్వాదం చేరి, ఆరోగ్యం, ఆనందం, సంపదలతో నిండిపోవాలని ఆకాంక్షించారు.

## పుట్టుకతోనే మూగ - పింఛన్ ఇంకా దూరమే

*శాలిగౌరారం, ఆగస్టు 08, ప్రభాతవార్త :*



పుట్టుకతోనే మాటలేని వారు.. జీవితాంతం మౌనమే తోడుగా మారిన వారు.. బాల్యంలోనే తల్లిదండ్రుల అనాథలైన వారు.. వృద్ధాప్యం చేరిన నేటికీ ప్రభుత్వ పింఛన్ అందక తలదించుకునే పరిస్థితి. శాలిగౌరారం మండలంలోని ఇటుకలపహాడ్ గ్రామానికి చెందిన జిల్లోజు పూలమ్మ, జిల్లేజు రాములు ఇద్దరు అక్కా-తమ్ముళ్లు. చిన్న వయసులోనే తల్లిదండ్రులు చనిపోవడంతో కష్టాలే మిగిలాయి. పుట్టుకతోనే మూగవారైన వీరికి కూలిపనులు చేయడం, జీవనం సాగించడం కష్టసాధ్యం. వృద్ధాప్యం మరింత భారమై, అర్హులైనా ఇప్పటి వరకు ఒక్కరికి కూడా పింఛన్ మంజూరు కాలేదని బాధ పడుతున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించి మాకు పింఛన్ మంజూరు చేస్తే కనీసం మిగిలిన రోజులు ప్రశాంతంగా గడుస్తాయి" అని కోరుతున్నారు.

## రాఖీ ఆకృతిలో సౌమ్య విద్యామందిర్ విద్యార్థులు

*చిట్యాల రూరల్, ఆగస్టు 08, ప్రభాతవార్త :*



రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని విద్యార్థుల సృజనాత్మకత ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ పాఠశాలలో రాఖీ పౌర్ణమి సందర్భంగా ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులు రాఖీ ఆకృతిలో కూర్చొని ప్రదర్శన ఇచ్చారు. అందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు వినూత్నంగా తెలియజేసేలా విద్యార్థులు చేసిన ఈ ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది.

## వైభవంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు

*చిట్యాల, ఆగస్టు 8, ప్రభాతవార్త*



శ్రావణమాసం పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం నిర్వహించే వరలక్ష్మి వ్రతం ను స్థానిక కనకదుర్గ దేవాలయంలో వైభవంగా నిర్వహించారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా ఉదయం నుండి భక్తులు దేవాలయంలో పూజలు నిర్వహించారు. అర్చకుడు దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఆచార్యత్వంలో, దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సామూహిక వరలక్ష్మి వ్రత కార్యక్రమంలో వనమా వెంకటేశ్వర్లు, తేరటుపల్లి హనుమంతు, పందిరి రమేష్, ఎద్దులపూరి కృష్ణ, పాటి మాధవరెడ్డి, వేలుపెల్లి వెంకటేశ్వర్లు, జిట్ట నగేష్, వాసా విద్యాసాగర్, బూరుగు కృష్ణయ్య, వాస రామ్మోహన్, మూడ వెంకటాద్రి, రేగోండి వేణు మాధవ్, దేవాలయ డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, నరసింహారెడ్డి, రుద్రారం లింగయ్య, వనమా నిఖిల్ తదితరులు ఉన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

నాణ్యత ప్రమాణాలు పాటించాలి

: తుమ్మల వీరారెడ్డి



**నల్గొండ రూరల్ ఆగస్టు 08 ప్రభాత వార్త:** నల్గొండ పట్టణంలో నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యల సర్వేలో భాగంగా మూడో వార్డు శేషమ్మ గూడెంలో నిర్మించిన మురుగునీరు శుద్ధి కేంద్రం ను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2008లో నల్గొండ పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు 56 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించి పనులు పూర్తి చేయకుండా 2014 లో 32 కోట్ల రూపాయల అంచనా వేయాన్ని పెంచి ఆరు సంవత్సరాలు పూర్తయిన నాటి వరకు పనులు పూర్తి చేసి మురుగునీరు సిద్ధి కేంద్రాన్ని ఉపయోగంలోకి తీసుకురావలసి ఉండే కానీ 2022లో మరికొన్ని ప్రాంతాలకు విస్తరింప చేయాలని ప్రణాళికతో 216 కోట్లు అంచనా వ్యయంతో పనులు ప్రారంభించారు. నల్గొండ పట్టణంలో 2008లో వర్తింప చేయని పానగల్లు పెద్దబండ లాంటి, ప్రాముఖ్యమైన ప్రాంతాలకు వర్తింప చేయకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసం ఇండ్లు లేని ప్రాంతాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టారు మూడు సంవత్సరాలు అయినా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణా లలో నాణ్యత ప్రమాణాలు పాటించ కుండా ఎగుడు దిగుడుగా పైప్ లైన్లు వేస్తూ క్యూరింగ్ లేని మన్యువల్స్ నిర్మాణం చేస్తూ ప్రజలకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగించడమే కాకుండా పైప్ లైన్ కోసం తవ్వుతున్న క్రమంలో రాళ్లు రాకుండా వచ్చినట్టుగా అవి తొలగించి నట్టుగా బిల్లులు పెట్టి ప్రజాధనాన్ని దుర్వి నియోగం చేస్తున్నారని ఆరోపించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం మాట్లాడుతూ.. నల్గొండ పట్టణంలో ప్రాధాన్యత క్రమంలో పానగల్లు పెద్ద బండ, విలీన 7 గ్రామ పంచాయతీలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. నల్గొండ పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పథకం ప్రజాప్రతినిధులకు కాంట్రాక్టర్లకు అధికారులకు కమిషన్లు కురిపించే వరదాయినిగా మారిందని అన్నారు. ప్రజాధనం దుర్వినియోగం కావడమే తప్ప ప్రజలకు ఎలాంటి ఉపయోగం జరగడం లేదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు చిత్త శుద్ధితో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నాణ్యత ప్రమాణాలను పాట్టిస్తూ త్వరితగతిన పూర్తి చేసి ఉపయోగంలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, అవుట రవీందర్, కుంభం కృష్ణారెడ్డి, గాదె నరసింహ, పాత లింగయ్య, అద్దంకి నరసింహ, ఊటుకూరు మధుసూదన్ రెడ్డి, సలివోలు సైదాచారి, కన్నెకంటి సత్యనారాయణ, ఎండి సర్దార్ అలీ తదితరులు పాల్గొన్నారు

# రాజకీయ లబ్ధికోసం కాంగ్రెస్ పార్టీ ఆడిన డిల్లీ డ్రామ అట్టర్ ఫ్లాప్.. ..


పాలకూరి రవిగౌడ్..



**నల్గొండ టౌన్ ఆగస్టు 08, ప్రభాత వార్త:** కాంగ్రెస్ పార్టీ డిల్లీలో నిర్వహించిన ధర్నా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు పరిచే ధర్నా కాదని, కాంగ్రెస్ పార్టీ రాజకీయ లబ్ధికోసమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆడిన డ్రామా అట్టర్ ఫ్లాప్ అయిందని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పాలకూరి రవిగౌడ్ విమర్శించారుఈ సందర్భంగా రవిగౌడ్ మాట్లాడుతూ....గత అసెంబ్లీ ఎన్నికల ముందు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని కామారెడ్డి బహిరంగ సభలో డిక్లరేషన్ పేరుతో హామీ ఇచ్చే ముందు కేంద్ర ప్రభుత్వం అమలుపరిస్తేనే మేము ఇస్తామని ఎందుకు ప్రజలకు వివరించలేకపోయింది ,మైనార్టీలకు 10 శాతం కలిపి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ఈరోజు చెబుతున్నటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి ఇదే మాట ఆరోజు ఎందుకు ప్రజలకు చెప్పలేదు..బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే అధికారం కాంగ్రెస్ పార్టీకి లేనప్పుడు బీసీలను మోసం చేయడానికేనా మీరు హామీ ఇచ్చింది అని రవి గౌడ్ మండిపడ్డారు..42 శాతం బీసీ రిజర్వేషన్లలో మైనార్టీలను ముడి పెట్టకుండా కేవలం బీసీలకే 42!! రిజర్వేషన్లను అమలు చేస్తామంటే మేము ఖచ్చితంగా మద్దతు ఇస్తామని మా రాష్ట్ర అధ్యక్షులు గౌరవనీయులు రామచంద్ర రావు గారు పదేపదే చెబుతున్నప్పటికీ కావాలనే బిజెపిపై కేంద్ర ప్రభుత్వంపై నెపం నెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేస్తుందని విమర్శలు చేస్తుంది అని అన్నారు కాంగ్రెస్ పార్టీ బీసీలపై మొసలి కన్నీరు కారుస్తూ బీసీలను మోసం చేయడానికి ఢిల్లీలో ఆడిన డ్రామ అట్టర్ ఫ్లాప్ అయిందని రవి గౌడ్ విమర్శించారు.

# యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి : ఎమ్మెల్యే బాలు నాయక్

*చింతపల్లి ఆగస్టు 8 ప్రభాత వార్త :*




యువత వ్యాపార రంగంలో రాణించేందుకు శ్రమించాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కుర్మేడు ఎక్స్ రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన జై మారుతి బెంగుళూర్ అయ్యం గార్ బేకరి అండ్ స్వీట్స్ షాప్ ను స్థానిక ప్రజా ప్రతినిదులు, నాయకులతో కలిసి రిబ్బన్ కట్ చేసి దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను బేకరీ యజమాని సదానంద్ ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువకులు ఉద్యోగాల కోసం నిరీక్షిస్తూ సమయాన్ని వృథా చేసుకోకుండా స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలని సూచించారు.ఉపాధి పొందడంతో పాటు మరోనలుగురుకి ఉపాధి చూపించిన వారు అవుతారని అన్నారు.మన కుర్మేడు లో చక్కటి నాణ్యతతో కూడిన బేకరి పెట్టడం చాలా సంతోషంగా ఉందని ఈ బేకరినీ స్థానిక నాయకులు,మీడియా మిత్రులతో కలిసి ప్రారం భించడం సంతోషంగా ఉందనీ వ్యాపార అభివృద్ధికి ప్రజలందరూ సహ కరించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు ఈ కార్య క్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషం, మాజీ జడ్పీటీసీ హరి నాయక్,ఈరటి మల్లేష్, కుంభం శ్రీశైలం,ఉప్పు శ్రీశైలం,నాదిరి రమేష్, నాదిరి శ్రీశైలం, చాంద్ పాషా,ఈశ్వారప్ప,గౌస్, షఫీ ,కేతావత్ కిషన్ ,బాణావత్ లక్ష్మణ్, బాణావత్ ప్రవీణ్, ఇస్లావత్ గోవర్ధన్, బాణావత్ రూప్సింగ్, బుర్రి యాదయ్య, ముద్దం శేఖర్, ఈరటి బ్రహ్మం, పాల్గొన్నారు

# తిప్పర్తిలో మాదకద్రవ్యాలపై అవగాహన ఎస్సై శంకర్

*ఆగస్టు 8 ప్రభాతవార్త తిప్పర్తి*

మండల కేంద్రంలో వారసంత సందర్భంగా మత్తు పదార్థాలు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా మత్తు బారినబడి జీవితాలను సర్వ నాశనం చేసు కుంటున్నా యువతకు సందేశాలతో కనువిప్పు కలిగిస్తూ మత్తు రహితసమాజ స్థాపన కోసం తన వంతు కృషి చేస్తున్న సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరంట్ల ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న రాచకొండ ప్రభాకర్ జాతరలు ఉత్సవాలు వారాంతసంతాలలో రద్దీగా ఉన్న ప్రాంతాలలో సెలవు రోజులలో ఖాళీ సమయాలలో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచార నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మద్యపానం ధూమపానం ఆరోగ్యానికి హానికరం నో డ్రగ్స్



సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలు పంచుతూ చేతిలో మైక్ పట్టుకొని ఫ్లెక్సీ తో విచిత్ర వేషధారణతో ప్రచారం నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా తిప్పర్తి ఎస్ఐ శంకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని కోరినారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మరియు పోలీస్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు




# అత్యవసర పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*హాలియా, ప్రభాతవార్త ఆగస్టు 8*



నిరంతర వర్షాల దృష్ట్యా భారీ వర్షాలు వస్తే, అత్యవసర సమయంలో అప్రమత్తంగా ఉంటూ సాగునీటిని నియంత్రించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా హాలియా 17 వ మైలు రాయి వద్ద, అలాగే 42 వ మైలు రాయి దేవులపల్లి వద్ద నాగార్జున సాగర్ ఎడమకాలువ ఎస్కేప్ ఛానెల్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె అత్యవసర పరిస్థితులలో నీటి ప్రవాహాన్ని నియంత్రించేందుకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని,తక్షణమే నీటిని ఎస్కేప్ ఛానెల్ ద్వారా స్ట్రీమ్ కు పంపించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ గోపీనాథ్, ఆర్ ఐ నవీన్ తదితరులు ఉన్నారు.

# సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలు

**డిండి, ఆగస్టు 8, ప్రభాతవార్త,** యస్.యం.ఏ.యం. పథకం కింద వ్యవసాయ యాంత్రికరణ పనిముట్లు ఎస్సీ, ఎస్టీ,మహిళ రైతులకు 50 శాతం సబ్సిడీతోను ఇతరులకు 40!! సబ్సిడీతోను అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారిని రెహానా తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఆసక్తి గల రైతులు తమ తమ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అర్హులైన వారు దరఖాస్తు ఫారం, భూమి పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, ఆర్.సి.జిరాక్స్ (ట్రాక్టర్ సంబంధిత పరికరాలకు మాత్రమే) అందజేయాలన్నారు. అదేవిధంగా రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పవర్ న్యాప్ సాక్ స్ప్రేయర్ జనరల్ 17 ఎస్సీ4 ఎస్టీ1, బ్యాటరీ/ మ్యానువల్లి ఆపరేటడ్ స్ప్రేయర్ జనరల్ 131 ఎస్సీ 29 ఎస్టీ12, రోటవేటర్: జనరల్ 8 ఎస్సీ2, సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్:జనరల్ 2 ఎస్సీ1, డిస్క్ హారో/ కల్టివేటర్ ఎంబి ప్లవ్ /కేజ్:జనరల్ 8 ఎస్సీ2, బండ్ ఫార్మర్ నాన్ పిటిఓ: ఎస్టీ 2, బండ్ ఫార్మర్ పిటిఓ: ఎస్టీ, పవర్ వీడర్:జనరల్ 1, బ్రష్ కట్టర్:జనరల్ 2 ఎస్సీ1, పవర్ టిల్లర్: జనరల్ 1, స్ట్రాబెలర్:జనరల్ 2 ఎస్సీ1 పరికరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అర్హులైన వారు తమ దరఖాస్తులను ఆగస్టు 14వ తేదీ లోపల సమర్పించాలని సూచించారు. పూర్తి వివరాలకు తమతమ వ్యవసాయ విస్తరణ అధికారిని, లేదా మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని సూచించారు.

# పోరాటయోధుడు సాయన్న ముదిరాజ్



**డిండి, ఆగస్టు 8, ప్రభాతవార్త,** మండల కేంద్రంలోని ముదిరాజ్ కాలనీలో ఏర్పాటు చేసిన పండుగ సాయన్న జయంతి కార్యక్రమాన్ని నాగర్ కర్నూల్ జిల్లా ముదిరాజ్ సంఘం జేఏసీ అధ్యక్షులు అలేమోని రామకృష్ణ ముదిరాజ్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం నిరాంకుశ పాలనకు, రజాకార్లకు, పెత్తందారులకు, భూస్వాములకు వ్యతిరేకంగా ఎదురొడ్డి పోరాడిన యోధుడిగా చెప్పుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కటికర్ల పర్వతాలు ముదిరాజ్, బల్మూరి లక్ష్మయ్య ముదిరాజ్, నారయ్య యాదవ్, జంగయ్య యాదవ్, శివ, సాయిబాబు, తిరుపతయ్య ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.




## పండుగల సాయన్న ఆశయాలను కొనసాగిస్తాం

*బీబీనగర్, ఆగస్టు 8 ప్రభాతవార్త:*

పండుగల సాయన్న ఆశయాలను కొనసాగిస్తామని తెలంగాణ ముదిరాజ్ మహాసభ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పిట్టల అశోక్ అన్నారు. పండుగల సాయన్న జయంతి సందర్భంగా బీబీనగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారి చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిట్టల అశోక్ మాట్లాడుతూ ఆనాటి నిరంకుశ నిజాం అధికారాలను, అధికారులను ప్రశ్నించి వారిని ఎదిరించి తన సొంత పాలన వ్యవస్థను స్థాపించుకొని సరికొత్త బహుజన రాజ్యాన్ని స్థాపించడానికి ప్రయత్నం చేసిన గొప్ప వీరుడు పండుగ సాయన్న అని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. ఆకలితో అలమటించే ప్రజల కోసం సంపన్నుల ఇండ్లపై పడి గోదాములు దోచి బీదలకు పంచిపెట్టేవాడని, అదే విధంగా ప్రజలను హింసకు గురి చేస్తూ నిరంతరం దోచుకుంటూ ప్రజల మానప్రాణాలను హరిస్తున్న దొరలు దేశ్ ముకుల అధికారులు సంపన్నుల ఆట కట్టించాడని ఆయన అన్నారు. నిజాం రాజ్యంలో ప్రజల కోసం నిలబడి ఆదిపత్య వర్గాలపై పోరాటం చేసిన తిరుగుబాటు నాయకుడని ఆయన అన్నారు. ప్రజల్లో సాయన్నకు పెరుగుతున్న ఆదరాభిమానాలను భూస్వాములు తట్టుకోలేక కుట్రలు చేసి ఆనాటి నిజాం ప్రభుత్వం చేత పండుగ సాయన్నను చంపించాయని అన్నారు. అగ్రవర్ణాలు రచించిన



తెలంగాణ చరిత్రలో అతనికి స్థానం లేనప్పటికీ ఊరు ఊరు తిరుగుతూ గానం చేసే సంచార జాతులు,దళిత బహుజన కంఠలే నేటికీ అతని చరిత్రను సజీవంగా వుంచాయని అన్నారు. పండుగల సాయన్న జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకొని బడుగు బలహీన వర్గాలు సామాజిక తెలంగాణ నిర్మాణానికై పోరాటం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసమోని వెంకటేష్ ముదిరాజ్, కనక బోయిన గోపాల్ ముదిరాజ్ , అంకర్ల రమేష్,రాజ మల్లేష్, అమృతం శివకుమార్, దేవరకొండ శ్రీనివాస్,గంగ దారి శంకరయ్య, దాసరి కృష్ణ, కొర్ని పాండు, అరిగే శ్రీధర్, రంగోల్ల వంశీ, పసులాది రామచందర్, నకిర్తి హరిబాబు, గంగ దారి రాములు ముదిరాజ్, వంగరి పరంకుశం, కుశంగల శంకర్,బోయిన కృష్ణ, పిట్టల విజయ్, ఆరు ముళ్ళ జహంగీర్, యాదగిరి, పెంటయ్య భువనగిరి పెంట బోయిన బాలయ్య, బాల నరసింహ్మా , కనకపోయినా రాజ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల సమగ్ర అభివృద్ధికై పోరాడతాం

*అడ్డగూడూరు, ఆగస్టు 08 ప్రభాతవార్త:*

ప్రజల పక్షాన నిలబడి అడ్డగూడూరు మండల సమగ్ర అభివృద్ధికై పోరాడుతామని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు.ఇటీవల 4వ జిల్లా మహాసభలలో నూతనంగా జిల్లా కార్యదర్శిగా యానాల దామోదర్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా బోలగాని సత్యనారాయణ, చెడే చంద్రయ్య ఎన్నికైన సందర్భంగా బుధవారం పట్టణ కేంద్రంలో మండల కార్యదర్శి రేఖల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు. మండల అభివృద్ధికి నిధులు కేటాయించి ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఉప్పుల శాంతి కుమార్, మండల కౌన్సిల్ సభ్యులు కందుకూరి వెంకన్న, బొనుగసుదర్శన్ రెడ్డి, బెల్లి శ్రీకాంత్ సోలిపురం, నాగిరెడ్డి చెడే సుందరయ్య, శీలం వెంకన్న, తీగల సైదులు, మార్త వీరయ్య ఉప్పుల శివ చారి తదితరులు పాల్గొన్నారు.

## బీసీల సత్తా ఏమిటో చూపిస్తాం



*భువనగిరి, ఆగస్టు 8 ప్రభాతవార్త :*

ఎన్నికలు ఇచ్చినా హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు రాజకీయ, విద్య ఉద్యోగాలల్లో రిజర్వేషన్ల ను కల్పించకుంటే బీసీల సత్తా ఏమిటో చూపిస్తామని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ హెచ్చరించారు. శుక్రవారం అయిన యాదాద్రి భువనగిరి జిల్లా టిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నీ చేతిలోనే సబ్ ప్లాన్ ఉంది అయినా బీసీలకు లక్ష కోట్ల బడ్జెట్ ఏమైందని ఆయన ప్రశ్నించారు .నీ మేనిఫెస్టో నే పెద్ద డ్రామా, డిక్లరేషన్ ఇంకా పెద్ద డ్రామా ,అన్నింటికి మించి కాంగ్రెస్ లో ఉంటానని నమ్మించేదే అతిపెద్ద డ్రామనని ఆయన ఎద్దేవ చేశారు. రేవంత్ సర్కార్ పంపిన ఆర్డినెన్స్ కాపీలో చేర్చింది కేవలం రాజకీయ రిజర్వేషన్లు అంశం మాత్రమేనని ,విద్యా ,ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ లు కల్పించే అంశం అందులో లేనేలేదని ఆయన విమర్శించారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్, కులగణాలు పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలను మరోసారి మోసం చేసేందుకు కుట్ర పండుతుందని బిక్షమయ్యగౌడ్ ఆరోపించారు. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిర్వహించినబీసీ రిజర్వేషన్ ధర్నాకు కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ లు రాకపోవడంతో బీసీలపై కాంగ్రెస్ పార్టీకి ప్రేమ ఎంత ఉందోఅర్థమవుతుందన్నారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే సొంత నాయకులే రేవంత్ రెడ్డిని విమర్శిస్తున్నారన్నారు.కాంట్రాక్టుల్లో బీసీలకు 42 శాతం ఇస్తానన్నావు, ముందు ఆ మాట నిలబెట్టుకోవాలన్నారు. బీసీలపై చిత్తశుద్ధి ఉంటే తక్షణమే క్యాబినెట్ లో మంత్రి పదవులు, నామినేటెడ్ పదవుల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నెల 14 న కరీంనగర్ లో పార్టీలకతీతంగా బీసీ గర్జన బహిరంగ సభ నిర్వహించబోతున్నామని, ఈ సభను విజయవంతం చేయడానికి ప్రతి బీసీ బిడ్డ భారీ సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బబ్బురి రవీందర్ గౌడ్ ,కర్ర వెంకటయ్య ,వస్పరి శంకరయ్య ,జనగామ పాండు ,లక్ష్మీ నారాయణ, రమేష్, నీలం ఓం ప్రకాష్ ,రేకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ దీక్షను భగ్నం చేయడాన్ని ఖండిస్తున్నాం

*మోత్కూర్ ఆగస్టు 8 ప్రభాతవార్త*

బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో చేస్తున్న నిరసన దీక్షను పోలీసులు భగ్నం చేసి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఎం మండల పార్టీ కార్యదర్శి గుండు వెంకట్ నర్సు ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఆయన మోత్కూర్ లో పత్రిక ప్రకటన విడుదల చేస్తూ ఏసిపి రాహుల్ రెడ్డి కి జిల్లా కార్యదర్శి జహంగీరు లిఖితపూర్వకంగా తెలిపి నిరసన దీక్ష చేపడుతున్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లా కార్యదర్శి జాంగిరు, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ బట్టుపల్లి అనురాధ, మాటూరి బాలరాజులను పోలీసుల అక్రమంగా అరెస్టు చేయడాన్ని గుండు వెంకట్ నర్సు తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు అందరికీ ఉంటుందని కానీ అత్యోత్సవం ప్రదర్శించి అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదని అని వ్యతిరేకించారు.

## ఆపదలో ఉన్నవారికి ఆపన్న ఆస్తం

*బొమ్మలరామారం ఆగస్టు 8 ప్రభాతవార్త*



: బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి ఆయన జన్మదిన పురస్కరించుకొని శుక్రవారం వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టారు. పేద విద్యార్థులకు చదువుకునే ఆశ ఉండి కూడా చదివించే స్థితి లేనోళ్ళకి కల్లూరు రామచంద్రారెడ్డి వారికి ఆపన్న అస్తమిస్తూ వారి పై చదువులకు తగిన సాయం చేస్తున్నారు అందులో భాగంగానే గోవింద తండ కు చెందిన ఇందిరావత్ అనిత లింగం కూతురు కర్ణాటకలో బీఎస్సీ నర్సింగ్ చేస్తున్నందున వారికి ఆర్థిక సాయం చేశారు. మండలంలోని మేడిపల్లి గ్రామానికి చెందిన మహబూబాబాద్ లో బీటెక్ చేస్తున్న వల్లబోజు భావనకు పై చదువుల కోసం ఆర్థిక సాయం చేశారు. మండలంలోని మల్యాల గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న మైలారం నరసింహ కు 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల మధ్యాహ్న భోజనానికి ప్రతి సంవత్సరం 6:00 క్వింటాళ్ల బియ్యం అందజేశారు అనంతరం మండల కేంద్రంలో ఆయన జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు... ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు పోలగోని వెంకటేష్ గౌడ్ , పిఎసిఎస్ చైర్మన్ గుదే బాల నరసింహ. మాజీ ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి.మండల సీనియర్ బిఆర్ఎస్ నాయకులు బోనంకూర మల్లేష్. మచ్చ శ్రీనివాస్ గౌడ్. సింగిల్ విండో డైరెక్టర్ కొండూజు ఆంజనేయులు. మాజీ సర్పంచ్ మేడబోయనా గణేష్.నవీన్ గౌడ్. కట్ట శ్రీకాంత్ గౌడ్. మాజీ భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుశంగల సత్యనారాయణ. మరియు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాన్ని జరుపుకున్న మహిళలు

*రామన్నపేట, ఆగస్టు 8 ప్రభాతవార్త*



శ్రావణ మాసంలోని మొదటి శుక్రవారం పురస్కరించుకొని శుక్రవారం మహిళలు వరలక్ష్మి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరలక్ష్మి అమ్మవారిని సాం ప్రదాయ బద్దంగా అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఇష్టమైన ఐదు రకాల నైవేద్యాలను సమర్పించి మహిళా భక్తులకు ఒకరికి ఒకరు పసుపు, కుంకుమ, పూలు, పండ్లు, తమలపాకులు, గాజులతో కూడిన వాయినాలను అందజేసుకున్నారు. వరలక్ష్మి వ్రత వేడుకలను పురస్కరించుకొని ప్రతి ఇంటిలో మహిళలు వరలక్ష్మీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ా పాల్గొన్నారు.

## ఘనంగా డా“ ర్యాకల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

*భువనగిరి రూరల్ ఆగస్టు 8 ప్రభాతవార్త:*

బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, డా ఖిర్యాకల శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అభిమానుల మధ్య, కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్, పట్టణ కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కేశపట్నం రమేష్, సుబురు బీరు మల్లయ్య,సందెల సుధాకర్ అతికం లక్ష్మీనారాయణ గౌడ్, ఓం ప్రకాష్ గౌడ్, కస్తూరి పాండు, చిన్న మల్లికార్జున్, బోయినపల్లి పాండు, కంచు మల్లయ్య, పుట్ట వీరేష్, రాసాల మల్లేష్, సత్యనారాయణ గౌడ్, సిలివేరు మధు, బాత్కా అశోక్, నాగేంద్ర బాబు. కూతుడి సురేష్,బాల మల్లేష్, ప్రవీణ్, జిన నరసింహ, పల్లెపాటి కొండల్,కృష్ణ, సుభాష్, లింగస్వామి, సురేష్, మహేష్, నాగరాజ్, శరత్, పద్మయ్య, చందు,బొట్టు మల్లేష్, సత్యనారాయణ, శ్రీనివాస్ నాయక్, మహేష్ నాయక్,

## విదేశీ వస్తువులను బహిష్కరిద్దాం

*మోత్కూర్ జులై 8 ప్రభాతవార్త*



దేశ ప్రధాని నరేంద్ర మోడీ విదేశీ వస్తువులను బహిష్కరించండి అని ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం మోత్కూర్ పట్టణ బిజెపి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద విదేశీ వస్తువులను బహిష్కరించండి స్వదేశీ వస్తువులను ఆదరించాలని నినాదాలు చేస్తూ కూల్ డ్రింక్స్ ఇతర వస్తువులను దహనం చేశారు. పలువురు నాయకులు మాట్లాడుతూ విదేశీ వస్తువులు వాడడం వల్ల మన ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుందని స్వదేశీ వస్తువులు వాడటం భారతదేశ ఆర్థిక అభివృద్ధితోపాటు, స్థానిక వ్యాపారిస్తులకు ఉపాధి దొరుకుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో కొనతం నాగార్జున రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, జిల్లా నాయకులు గౌరు శ్రీనివాసు పోచం సోమయ్య, బిజెపి అధ్యక్షులు చాడ మంజుల, ప్రధాన కార్యదర్శి జినుకుల దశరథ, అన్నపు సత్యనారాయణ,కందుకూరు ప్రకాష్, ఎస్ మనహర్, మధు, సోమేశ్వర్, వనం రేణుక, టంగుటూరి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

# గంజాయి అక్రమ రవాణా అంతర్రాష్ట్ర ముఠా అరెస్టు

### కారు, 3 మోటార్ సైకిళ్ళు, పది చరవాణిల స్వాధీనం

మిర్యాలగూడ. ఆగస్టు 8 ప్రభాతవార్త:



ఎలాంటి అనుమానాలకు ఆస్కారం లేకుండా అక్రమంగా గంజాయి తరలిస్తున్న అంతర్రాష్ట్ర మూటను నల్గొండ జిల్లా మిర్యాలగూడ పోలీసులు అరెస్టు చేసి వారి నుండి 7.4 కిలోల గంజాయి ఒక కారు, మూడు మోటర్ సైకిళ్లు, పది చరవాణిలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. జిల్లా ఎస్పీ శర త్ చంద్ర పవా ర్ తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన భూక్య హనుమానాయక్, సింగల కాటంరాజు, నరసరావుపేట జిల్లా కారంపూడి కి చెందిన మద్దూరి చంటి !! పోతురాజు లు మిర్యాలగూడ పట్టణానికి వచ్చి గంజాయిని వారి కస్టమర్లకు వినియోగిస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో వారిని పట్టుకున్నట్టు తెలిపారు. గంజాయి, మాదకద్రవ్యాలకు అలవాటు పడి న వారు ఒక ముఠాగా ఏర్పడి వారి జల్సాల కొరకు ఒడిస్సా రాష్ట్రానికి చెందిన బలిమెల వద్ద ఆనంద్ గురు నుండి గంజాయిని కొలువులు చేసి అధిక ధరకు విక్రయిస్తున్నారన్నారు. అదే క్రమంలో గంజాయి అలవాటు ఉన్న మిర్యాలగూడకు చెందిన కొందరు వ్యక్తులతో వీరికి పరిచయం ఏర్పడి వారి సహకారంతో మిర్యాలగూడలో వారు గంజాయిని కొని ఇతరులకు అధిక ధరలకు విక్రయిస్తున్నారన్నారు. అనంతరం వీరు భూక్య హనుమానాయక్, సింగల కాటంరాజు, మద్దూరి చంటి లు రెండు ముఠాలుగా విడిపోయి చంటి తన బైక్ సుమారు రెండు నుండి రెండున్నర కిలోలతో, భూక్య హనుమాన్ నాయక్ కాటం సింగల రాజులు కారులో సుమారు 5 నుండి 5:30 కిలోల గంజాయితో మిర్యాలగూడ టౌన్ కు వచ్చి గంజాయి విక్రయిస్తుండగా పట్టుబడినట్లు తెలిపారు. చంటితో పాటు మిర్యాలగూడ, పరిసర గ్రామాలకు చెందిన షేక్ రియాజ్ మహమ్మద్ అర్షత్ అయూబ్, మహమ్మద్ జునైద్ అలీ, షేక్ అఫ్రోజ్,కుర్ర సందీప్ లను అరెస్టు చేయగా, ఉప్పలపాడు కు చెందిన భూక్య హనుమాన్ నాయక్ సింగల కాటంరాజు, ఒడిస్సా, మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఆనంద్ గురు, ఎండి సోహెల్, ఎండి నసీరుద్దీన్ సమీర్, శరత్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. వీరిపై గతంలో మిర్యాలగూడ 1,2 పోలీస్ స్టేషన్ లలో పలు కేసులు నమోదు అయినట్లుతెలిపారు. వారిపైఎన్డిపిఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. గంజాయి అక్రమ రవాణా అంతరాష్ట్ర ముఠాను చేదించిన పట్టణ టు టౌన్ సిఐ జె.సోమ నర్సయ్య, గ్రామీణ ఎస్ఐ ఎం. లక్ష్మయ్య, టూ టౌన్ ఎస్ఐ బిరాంబాబు, హెడ్ కానిస్టేబుల్స్ ఎల్. సూ ర, పి. బాలకృష్ణ, ఎండి అక్బర్ బాషా, జి. లక్ష్మయ్య,రాజశేఖర్, సమాద్, వెంకన్న, మహేష్ సైదులు,నాగరాజు, రామునాయక్, సైదా నాయక్ లను మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు అభినందించారు.

## నగదు రహిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ.ఆగస్టు 8 ప్రభాతవార్త




మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీలో ఉన్న శ్రీ లక్షీ ్మ సాయి మోడరన్ హాస్పిటల్ లో కంటి వైద్య సేవలు నగదు రహితంగా చేపడుతున్నట్లు డాక్టర్ రవికుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తమ కంటి ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ, ఈహెచ్ ఎస్, జె హెచ్ ఎస్ సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన పేదలందరూ రూపాయి ఖర్చు లేకుండా నగదు రహితంగా కంటి పరీక్షలతో పాటు ఆపరేషన్ చేయించుకోవచ్చు అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, జర్నలిస్టు కుటుంబాలు ఈ హెచ్ ఎస్, జె హెచ్ ఎస్ తో నగదు రహితంగా వైద్య సేవలు పొందవచ్చునన్నారు. 2011లో తాము ఆసుపత్రిని ఏర్పాటు చేశామని. ఇప్పటికే తమ ఆసుపత్రిలో అధునాతన పరికరాలతో వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సాగర్ కాలువలో వ్యక్తి గల్లంతు

మాడుగులపల్లి, ఆగస్టు 08ప్రభాత వార్త

సాగర్ ఎడమ కాలువలో వ్యక్తి గల్లంతు ,ఎస్ ఐ కృష్ణయ్య తెలిపిన వివరాల ప్రకారం, పెద్ద దేవులపల్లి వద్ద, తమిళ నాడు చెన్నైపట్నం కు చెందిన ప్రభాకరణ్ (30) అను వ్యక్తి తన మిత్రులతో కలసి సాగర్ ఎడమ కాలువలో స్నానం చేస్తుండగా ప్రమాదశాత్తు కొట్టుకు పోయినట్లు, స్నేహితుడు, విగ్నేష్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు పూర్తి వివారాలు తెలియాల్సి ఉందన్నారు.



## పాపన్న గౌడ్ జయంతి వారోత్సవాల గోడ పోస్టర్ ఆవిష్కరన



సూర్యాపేట టౌన్, ఆగస్టు 08, ప్రభాతవార్త:

సూర్యాపేట పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపము నందు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 375వ జయంతి వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించి ఈ సందర్భంగా జై గౌడ్ జాతీయ కార్యదర్శి శేష గాని నరేష్ గౌడ్, తండు వెంకన్న గౌడ్, జిల్లా అధ్యక్షులు గుణగంటి సైదులు గౌడ్ లు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి గోడ పోస్టర్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళ్ళు గీస్తే ఏమొస్తది కొడితే గోల్కొండ కిల్లాని కొట్టాలి అనే లక్ష ్యంతో కేవలం 12 మంది సైన్యంతో మొదలుపెట్టి 12,000 సైన్యాన్ని తయారు చేసుకొని మొగల్ సామ్రాజ్యాన్ని అస్తగతం చేసుకొని గోల్కొండ కిల్లాని 7 నెలల పాటు ఏలి 21 కోటలు కట్టించి న ఘనత సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ అని కొనియాడారు, జై గౌడ్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్ ఆధ్వర్యంలో ఈనెల 10 వ తారీకు ఆదివారం హైదరాబాదులోని రవీంద్రభారతి ఆడిటోరియంలో జయంతి ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు ఈ ఉత్సవాలకు అన్ని రాష్ట్రాల గౌడ ప్రజా ప్రతినిధులు గౌడ ఉద్యోగులు గౌడ సోదరులు వివిధ రంగాలకు చెందిన గౌడ ప్రముఖులు పాల్గొంటున్నారని తెలిపారు గౌడ బంధువులందరూ తప్పకుండా హాజరై విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జై గౌడ్ జాతీయ కమిటీ రాపర్తి సురేష్ గౌడ్ వెంకటేష్ గౌడ్ చికూరి కృష్ణ గౌడ్ గౌడ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అనాధలుగా మారిన ఆడపిల్లలకు ఆర్థిక సాయం అందజేత

తుంగతుర్తి. ఆగస్టు8.ప్రభాత వార్త

మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన తడకమళ్ళ వెంకన్న అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందడంతో వారి ఇద్దరు ఆడపిల్లలు అనాధలుగా దిక్కుతోచని పరిస్థితిలో ఉన్న వారికి శుక్రవారం నల్గొండ జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 6500 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని జిల్లా అధ్యక్షులు మాతంగి వీరబాబు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి కుటుంబానికి ఎల్లవేళలా అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయ శాఖ ఉద్యోగులు రంగోజు గిరిధర్ , మారం రాజ్ వంశీ , ఎండి నజీర్ , కత్తులనేతాజీ , వీరితో పాటు తుంగతుర్తి కి చెందిన మొగలగాని వంశీ గౌడ్, అంబటి రాములు, తడకమాళ్ళ రవికుమార్, అంబటి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలను నాటండి.. వాటిని సంరక్షించండి

త్రిపురారం. ప్రభాతవార్త:

వృక్షో రక్షతి రక్షి తః అనే నాను డిని నిజం చేస్తూ ఎ తమ అభిమత ంగా ఎంచుకొని వి ద్యార్థులు మొక్కలను నాటి వాటిని దత్తత తీసుకొని సంరక్షి ంచాలని ఇన్చార్జి ఎం పి ఓ కోడి రెక్క రాజ ందర్ అన్నారు. ముందస్తుకు రాఖీ పౌర్ణమి వేడుకల సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలోనే పర్యావరణం పై ప్రత్యేక దృష్టి సారించి తమ ఇండ్లలోని పెరటిలో, ఇతర ఖా ళీ ప్రదేశాలు, పాఠశాలలో మొక్కలను నాటి వాటికి తమ ఇష్టమైన పేర్లు పెట్టుకుని వాటిని సంరక్షి ంచుకోవాలన్నారు. అంతకుముందు విద్యార్థులు మొక్కలను నాటి వాటికి రక్షాబంధనం లో భాగంగా రాఖీలు కట్టారు. మొక్కల సంరక్షణ వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ కాలుష్యరైత సమాజం కొరకు అవి చేసే మేలు వాటి వల్లభవిష్యత్తు ముందు తరాలకు ఎంతో దోహద పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపా ల్ కందిమళ్ల దామోదర్, కరస్పాండెంట్ తుమ్మలపల్లి వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం దందా ముఠా అరెస్ట్

మిర్యాలగూడ. ఆగస్టు 8 ప్రభాతవార్త

అక్రమంగా రేషన్ బియ్యం కొనుగోలు చేసి, ఇతర రాష్ట్రానికి లారీలో తరలిస్తున్న ముఠాను శుక్రవారం వాడపల్లి పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి రాజశేఖర్ రాజు వెల్లడించిన వివరాల ప్రకారం...ఏపీ లోని గుంటూరు జిల్లాకు చెందిన కొమ్మలపాటి శ్రీనివాస్, వెంకట సుబ్బారావులు ఏపీ తెలంగాణ సరిహద్దు గ్రామాలలో కిలో రూ.11 చొప్పున రేషన్ బియ్యం కొనుగోలు చేసి పద్మజ రైస్ మిల్లులో రీసైక్లింగ్ చేసి ఒరిస్సా, గుజరాత్, తమిళనాడు, పుదుచ్చేరి, కాకినాడ ప్రాంతాలలో కిలో రూ. 35 చొప్పున విక్రయించి అక్రమార్జనకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. చెక్ పోస్టు ల వద్ద బియ్యం లారీలు ఆపకుండ పిడుగురాళ్ల కు చెందిన మహేష్ రెడ్డికి నెలకు 3 లక్షలు ఇచ్చేవాడు. సేకరించిన పిడిఎస్ బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు ట్రాన్స్పోర్ట్ చేసేందుకు నరసరావుపేటకు చెందిన రమేష్, సకిల శ్రీనివాసులకు కమిషన్ ఇచ్చేవారు. ఇదే క్రమంలో ఈ నెల 5న గుజరాత్ రాష్ట్రానికి చెందిన మన్సుక్ బాయ్ అనే వ్యక్తి కి పద్మజా రైస్ ట్రేడర్స్ మిల్లు బిల్లు పై 300 (30టన్నులు) క్వింటాళ్ల పీ డీ ఎస్ బియ్యాన్ని తరలిస్తుండగా వాడపల్లి చెక్ పోస్ట్ అధికారులు గుర్తించి నట్లు డీ ఎస్పీ తెలిపారు. ఈ మేరకు కొమ్మలపాటి శ్రీనివాస్, వెంకట సుబ్బారావు, మహేష్ రెడ్డి, శ్రీనివాస్, మనుబాయిలను అరెస్టు చేసి రిమాండ్ కి తరలించామని, మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు తెలిపారు. వాడపల్లి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, త్రిపురారం ఎస్సై నరేష్ లను డీఎస్పీ అభినందించారు.



## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పార్లమెంటులో చట్టం చేయాలి

భువనగిరి రూరల్ ఆగస్టు 8 ప్రభాతవార్త

:బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని జిల్లా కేంద్రంలోని ప్రిన్స్ చౌరస్తాలో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దీక్ష నిర్వహించారు. దీక్షా శిబిరం వద్దకు పోలీసులు చేరుకొని దీక్షా శిబిరం వద్ద ఉన్న టెంట్ ను కూల్చి వేసి అక్కడ ఉన్న సిపిఎం జిల్లా కార్యదర్శి, నాయకులతో వాగ్వాదం చేసి అక్రమ అరెస్టులు చేయడంతో జిల్లా నాయకత్వం దీక్షా శిబిరాన్ని సిపిఎం కార్యాలయానికి మార్చి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అధ్యక్షతన దీక్ష కొనసాగించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ జహంగీర్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి గవర్నర్ ఆమోదానికి పంపినప్పటికీ గవర్నర్ ఆమోదించలేదని. ఈ రిజర్వేషన్లు చట్టబద్ధం కావాలంటే రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని ఈ విషయాన్ని పార్లమెంటులో చర్చించి చట్టం చేయాల్సిన బాధ్యత బిజెపి కేంద్ర మంత్రులదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై ఏకపక్షంగా వెళ్లకుండా అఖిలపక్ష సమావేశం ఏర్పాటుచేసి బిజెపి ప్రభుత్వంపై ఒత్తిడిని పెంచాలని డిమాండ్ చేశారు. పోలీసుల తీరును నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు, అభ్యుదయవాదులు, ప్రజాతంత్ర వాదులు,సిపిఎం నాయకుల అక్రమ అరెస్టులను ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, బూరుగు కృష్ణారెడ్డి, జెల్లెల పెంటయ్య, జిల్లా కమిటీ సభ్యులు సిర్పంగి స్వామి, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మాయ కృష్ణ, బోలగాని జయరాములు, బొల్లు యాదగిరి, బొడ్డుపల్లి వెంకటేష్, గంగదేవి సైదులు, మద్దేపూరం రాజు, గడ్డం వెంకటేష్, బల్గూరి అంజయ్య, కోట రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వికలాంగులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

**గరిడేపల్లి,ఆగస్ట్ 8,ప్రభాతవార్త:**



అర్హులైన వికలాంగుల అందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ గృహజ్యోతి పథకం కిందఇల్లు మంజూరు చేయాలని హుజూర్‌నగర్ నియోజక వర్గం బిఆర్ఎస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్ కోరారు. మండల కేంద్రమైన గరిడేపల్లికి చెందిన నర్సింహారావు అనే వికలాంగుడికి నిరుపేద కుటుంబం అయినప్పటికీ ఇందిరమ్మ గృహజ్యోతి పథకంలో ఇల్లు మంజూరు కాకపోవడం చాలా బాధాకరమని తెలిపారు.శుక్రవారం ఆయన బాధితుడు నరసింహారావుతో కలిసి విలేకరులతో మాట్లాడారు.పేద కుటుంబానికి చెందిన నరసరావుకు ఎల్1 లో నమోదు చేయాల్సి ఉండగా,ఎల్త్రీ లో నమోదు చేయడంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదని తెలిపారు. కేవలం అధికారుల నిర్లక్ష్యం తో అర్హుడైన వికలాంగుడు నరసింహారావు కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదని తెలిపారు. 100 వికలాంగుడైన నరసింహారావు కుటుంబానికి అధికారులు స్పందించి వెంటనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఆయన కోరారు.ఈ విషయంపై స్థానిక మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,జిల్లా కలెక్టర్ సమీక్ష చేసి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువజన విభాగం నాయకులు సతీష్ కుమార్,మండల బి.ఆర్.ఎస్ అధికార ప్రతినిధి రామ్‌సైదులు,షేక్ ఇంతియాజ్, పిట్ట నరసయ్య,సారెడ్డి సుబ్బారెడ్డి,షేక్ నాగులు, మీరా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వరలక్ష్మి వ్రతాలు

**గరిడేపల్లి, ఆగస్టు8, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన గరిడేపల్లి లో శ్రవణమాసం శుక్రవారం కావడంతో మహిళలు ఘనంగా వరలక్ష్మి వ్రతాలు నిర్వహించుకున్నారు.స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో గుండాలమ్మ దేవాలయంలో సామూహికంగా వరలక్ష్మి వ్రతాలు నిర్వహించగా,అనేకమంది మహిళలు తమ గృహాలలో వరలక్ష్మి వ్రతం సందర్భంగా లక్ష్మీదేవి పూజను ఘనంగా నిర్వహించారు.వరలక్ష్మి అమ్మవారికి కుంకుమార్చన చేసి వివిధ రకాల వంటకాలను తయారుచేసి నైవేద్యం పెట్టారు. వరలక్ష్మి వ్రతం కావటంతో గరిడేపల్లిలోని దేవాలయాలు మహిళా భక్తులతో నిండిపోయాయి.వరలక్ష్మి వ్రతం అనంతరం మహిళలకు ఒకరినొకరు వాయినాలు అందించుకొని ఆశీస్సులు పొందారు.

## ఘనంగా ప్రజావీరుడు పండుగ సాయన్న జయంతి

**నేరేడుచర్ల,ఆగస్టు8,ప్రభాతవార్త:**



ప్రజా వీరుడు పండుగ సాయన్న జయంతిని శుక్రవారం నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామంలో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సాయన్న చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, ఎమ్ ఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకులు ఇంజమూరి మల్లయ్య, బి ఆర్ ఎస్ నాయకులు రాపోలు నవీన్, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలక రాజు శ్రీను, జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, పంగ బుచ్చిబాబు ,ఊదర వెంకన్న ,పరిక భరత్, మనోజ్, పగడాల కృష్ణయ్య, జొన్నలగడ్డ రామనర్సయ్య, పంగ నరసింహ , శ్రీను, కీసర గోపాల్ ,పంగ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలి

**మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి**

**నేరేడుచర్ల ,ఆగస్టు 8, ప్రభాతవార్త:**

ప్రతి శుక్రవారం డ్రైడే గా పాటించాలని నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి అన్నారు. 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 68వ రోజు శుక్రవారం స్థానిక 5వ వార్డులోని నర్సయ్యగూడెం బిసి కాలనీ నందు తడి చెత్త పొడి చెత్త మీద ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం గురించి నిర్వహించిన అవగాహన ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని కోరారు. 5వ వార్డులోని నర్సయ్యగూడెం బిసి కాలనీ నందు రోడ్డు వెంట వున్న పిచ్చి మొక్కలు తొలగించారు. పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు వీధి వ్యాపారుల సిఐజి గ్రూపులు ఏర్పాటు చేయుటక మెప్మా ఆర్ పి లు సర్వే నిర్వహించారు. నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమభావన సంఘంసభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఆలయాల లో శ్రావణశోభ

**నేరేడుచర్ల ,ఆగస్టు 8, ప్రభాతవార్త:**



శ్రావణమాసం మూడవ శుక్రవారం సందర్భంగా నేరేడుచర్ల మున్సిపాలిటీ, మండల పరిధిలోని ఆలయాల లో శ్రావణ శోభ సంతరించుకుంది. స్థానిక శ్రీ విజయ దుర్గ ఆలయంలో ఆలయ పూజారి మొలుగు శ్రీనివాసచార్యుల ఆధ్వర్యంలో మహాలక్ష్మి గా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూలమాలలతో దర్శనమిచ్చిన అమ్మవారిని అత్యధిక సంఖ్యలో భక్తులు దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయాలని భక్తుల కోలాటంతో సందడితో నిండిపోయాయి. ఆలయ కమిటీ భక్తులకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆయా గృహాల్లో మహిళలు మూడవ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి వ్రతాలు నోముకొని మహిళలకి వాయినాలు ఇచ్చుకున్నారు. దీంతో ఆలయాలు గృహాలు, కోలాహలంగా కనిపించాయి.

## ప్లాస్టిక్ నియంత్రణకు సహకరించాలి

**హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 8 ప్రభాతవార్త:**



ప్లాస్టిక్ రహిత హుజూర్‌నగర్ గా మార్చేందుకు వ్యాపారస్థులు, హోటల్ యజమానులు సహకరించాలని మున్సిపల్ శానిటరీఇన్స్‌పెక్టర్ మేరిగ అశోక్ అన్నారు. శుక్రవారం మున్సిపాల్టీ కార్యాలయంలో 100 రోజుల అభివృద్ధి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వినియోగం, వాడకం విషయంలో హోటల్ యజమానులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహార పదార్ధాలు వేడిగా ఉన్న సమయంలో ప్లాస్టిక్ పేపర్లు,కవర్లు వాడటంతోపాటు టీ తాగేందుకు పేపర్ కప్‌లు ఉపయోగించడం వల్ల క్యాన్సర్, ఇతర జీర్ణాశయ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తె లిపారు. హోటల్ యజమానులు టిఫిన్లకు మోదుగు, తామర, అరిటాకులు,బయోడిగ్రేడబుల్ కవర్లు మాత్రమే వాడాలని తెలిపారు. లేనిఎడల పురపాలక చట్టం 2019 ప్రకారం వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ రాజశేఖర్,శానిటరీ జవాన్లు,మున్సి పల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రగతి విద్యాలయంలో రక్షాబంధన వేడుకలు

**నేరేడుచర్ల ,ఆగస్టు 8, ప్రభాతవార్త :**



అందరికి రక్షణ కల్పించే రక్షక బట్టలకు స్థానిక ప్రగతి విద్యాలయం విద్యార్థినులు రక్షాబంధనం చేసి, సోదరీ సోదరుల అనుబంధానికి చిహ్నంగా పోలీసు వ్యవస్థ స్నేహపూర్వరంగా అందరిని రక్షిస్తుందని గుర్తు చేశారు.ఈ సందర్భంగా నేరేడుచర్ల, ఎస్ఐ రవీందర్ మాట్లాడుతూ ప్రగతి విద్యార్థినులు రక్షాబంధన వేడుకలు పోలీస్‌స్టేషన్ లో నిర్వహించినందుకు ప్రగతి యాజమాన్యానికి, విద్యార్థినులు, ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.బాలికలకు ఎటినంటి చిన్న సమస్య ఎదురైన మా దృష్టికి తీసుకోస్తే వారికి పూర్తి రక్షణ కల్పిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రగతి విద్యాలయం డైరక్టర్ కొప్పుల రంగారెడ్డి పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.




## నేరేడుచర్లలో వనభోజనాలకు ముస్తాబైన ఆలయాలు

**నేరేడుచర్లలో ఈనెల 10న వనభోజనాలు**

**నేరేడుచర్ల ,ఆగస్టు 8 ,ప్రభాతవార్త :**



నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో ఈనెల 10న ఆదివారంవనబోజన కార్యక్రమాన్ని నిర్వహించడానికి గ్రామపెద్దలు నిర్ణయించారు. పాత నేరేడు చర్ల, కమలానగర్, శివాజీనగర్, విధ్యానగర్, నేరేడుచర్ల పెద్దలు, ప్రముఖులు సమావేశమై మొదటముత్యాలమ్మ, బంగారు మైసమ్మ ,దాలం బాలమ్మ కోట మైసమ్మల తో పాటు బొడ్రాయిల కు ప్రత్యేక పూజలు చేసి వనభోజనం కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఏర్పాట్లుచేశారు. ఆయా ఆలయాలను రంగులు వేసి ముస్తాబు చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రజల,వ్యాపారులు, ఉద్యోగుల,కాలేజీ,స్కూలు విద్యార్థుల పాల్గొనాలని సూచించారు.

## ధర్మస్థలి ఘటన పై సమగ్ర విచారణ జరిపాలి

**హుజూర్‌నగర్ టౌన్,ఆగస్టు 8,ప్రభాతవార్త:**



ధర్మస్థలి ఘటనపై పూర్తిస్థాయి లో సమగ్ర విచారణ జరిపి అందుకు కారణమైన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లీశ్వరి అన్నారు. ధర్మస్థలి ఘటనపై మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం హుజూర్‌నగర్ పట్టణంలోని మఠంపల్లి బైపాస్‌రోడ్డు వద్ద ధర్నా నిర్వహించి ఆమె మాట్లాడుతూ ధర్మస్థలి ఘటనను జాతీయ మహిళా సమాఖ్య తీవ్రంగా ఖండిస్తూ నిష్పక్షికమైన విచారణ జరపాలని కోరుతున్నామన్నారు. యువతులు, విద్యార్థినులపై దాడులు మానవత్వాన్ని కలిచివేసే ఘటనలు స్వాతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాల గడిచిన ఇంకా జరగడం శోచనీయం అన్నారు. మహిళల భద్రత కోసం కఠిన చట్టాలు తీసుకురావడం కఠినంగా అమలు చేయడం అవసరం అన్నారు.మహిళల గౌరవించటం రక్షించడం ప్రతిఒక్కరి బాధ్యత గా సూచించారు.ధర్మస్థలి ఘటనలో దోషులు ఏస్థాయి వారైనా వెంటనే విచారణ జరిపి కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మహిళలపై పెరుగుతున్న దాడులను అరికట్టే విషయంలో చేసే పోరాటంలో మహిళా సమాఖ్య ముందుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మహిళసమాఖ్య నాయకురాళ్లు మునగ సామ్రాజ్యం, లింగమ్మ, శ్రీలత, నాగలక్ష్మి,అరుణ, వీరమ్మ, మంగ మ్మ,మల్లమ్మ, మారమ్మ, లక్ష్మి ,అరుణ,నరసమ్మ, దుర్గ రేణుక, సాహితీ, శ్రీలత, వెంకటమ్మ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు మిగించాలి

**వైద్యాధికారి పున్న నాగిని**

**నేరేడుచర్ల ,ఆగస్టు 8, ప్రభాతవార్త :**

పిల్లల పొట్టలో తిష్టవేసి, పోషకాలను అరగిస్తూ ఆరోగ్యాన్ని హరించే నులిపురుగులపై ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుండా చిన్నారులకు తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలను మిగించాలని వైద్యాధికారి పున్న నాగిని అన్నారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేరేడుచర్ల, పాలకవీడు మండలాలకు చెందిన అంగన్ వాడి టీచర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. ఈనెల 11న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఉమ్మడి మండలంలోని 38 అంగన్వాడీ కేంద్రాలలోని 1135 మంది చిన్నారులకు తప్పనిసరిగా మధ్నాహ్న భోజన అనంతరం 1 మాత్ర వేసి నులిపురుగుల నివారణకు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సల్వాది శ్రీనివాస్, సీడీపీఓ వెంకటలక్ష్మి, సూపర్వైజర్లు రాజ్యలక్ష్మి, ధనమ్మ, వెంకటేశ్వర్లు, అంగన్ వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల టెండర్ దారులకు న్యాయం చేయాలి..

### ..12 నుండి అన్ని సర్వీసులు నిలిపి వేస్తామంటూ హెచ్చరిక

*రాజాపేట, ఆగస్టు 8 (ప్రభాతవార్త)*

రాష్ట్రంలోని అన్ని గురుకుల పాఠశాలల్లో వంట సరుకులు, ఇతర టెండర్ ద్వారా సరఫరా చేసే పద్ధతిలో కాకుండా కొత్తగా ప్రభుత్వం తీసుకు వచ్చిన మార్గదర్శకాలు నష్టపరిచేలా ఉన్నాయని తెలంగాణ గురుకుల కాంట్రాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాల్ల శ్రీనివాసులు, సభ్యులు నాయకులు తెలిపారు. శుక్రవారం రాజపేటలో గురుకుల పాఠశాల కళాశాలలో డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేస్తూ, నెల 11 వరకు సరుకులు సరఫరా చేసి రాష్ట్రవ్యాప్తంగా నోటీసు అందజేసి 12 నుంచి టెండర్లకు సంబంధించిన కూరగాయలు, పండ్లు, చికెన్, మటన్, గుడ్లు, కేటరింగ్ సప్లై ఇతర సర్వీసులు పూర్తిగా నిలిపివేస్తామని, సమ్మె చేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్పొరేట్ శక్తులకు సరఫరా బాధ్యతలు అప్పగించేందుకు కుట్ర జరుగుతున్నదని రాష్ట్రంలో ఉన్న 5000 మంది సరఫరాదారులు టెండర్ నిర్వాహకులు నష్టపోయేలా ప్రభుత్వ చర్యలు ఉన్నాయని ఆయన ఆవేదన వెలిబుచ్చారు. మహిళా సమాఖ్యలకు ఎక్కడెక్కడ ఇస్తారో తెలుపాలని, సమగ్ర సమాచారం లేకపోవడం వలన టెండర్ దారులు ప్రతి జిల్లాల్లో ప్రతి మండలాలలో టెండర్లలో మహిళా సమాఖ్యలు వచ్చి పాల్గొంటే వారికి డైరెక్టుగా ఇచ్చినట్టు అయితే టెండర్ దారుల యొక్క ఖర్చులు ఈఎండీలు సెక్యూరిటీ డిపాజిట్లు బయట నుండి అప్పుగా తెచ్చినటువంటి డబ్బులు అధిక భారం అవుతాయని తెలిపారు. 40 సంవత్సరాల నుండి సరఫరా చేస్తున్నప్పుడు ప్రభుత్వం ప్రతినెల డబ్బులు ఇచ్చిన ఇవ్వకపోయినా లాభం వచ్చిన నష్టం వచ్చిన ప్రతిసారి పిల్లలకు భోజనం వసతులు కల్పిస్తున్నటువంటి మమ్మల్ని కాదని, చులకనగా చూస్తూ బడా బాబులకు పెద్ద ఎత్తున గుతేదారులకు టెండర్లు కట్టబెట్టడానికి చేస్తున్నటువంటి ప్రయత్నాలు విరమించుకొని మానవతా దృక్పథంతో తెలంగాణ గురుకుల కాంట్రాక్టర్ అసోసియేషన్ వారికే ప్రాధాన్యత ఇవ్వాలని కొత్త మార్గదర్శకాలను రద్దు చేయాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా టెండర్లలో సరఫరా చేసే ధరలు కట్టించి ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం అమలు చేసే కొత్త విధానాలతో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడడంతో పాటు కాంట్రాక్టర్లు కూడా న్యాయం చేయలేక పోతారని ప్రభుత్వానికి అధిక ఆర్థిక భారం నష్టం జరుగుతుందని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో చెడల ప్రవీణ్ కుమార్, సంతోష్, భాస్కర్, మోహన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

*తుర్కపల్లి, ఆగస్టు 8 (ప్రభాతవార్త)*

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మూడు చింతలపల్లి మండలం కొల్నూరు గ్రామంలో జరిగినది .వివరాల్లోకి వెళితే తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి చెందిన పర్వతం రాజు రోజా మాదిరిగానే ద్విచక్ర వాహనంపై గ్రామం నుండి యాదారం తుర్కపల్లి కి కంపెనీకి పని నిమిత్తం వెళ్తున్న తరుణంలో కొల్నూరు గ్రామ శివారులో ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు .రాజు మృతి చెందడంతో వాసాలమర్రి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి

## అక్రమ ఇసుక దందాపై ఉక్కుపాదం మోపాలి : పల్లె సంతోష్ గౌడ్

*రాజపేట, ఆగస్టు 8 (ప్రభాతవార్త)*

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేరుతో అక్రమ ఇసుక దందా పై ఉక్కు పాదం మోపాలని భవిష్యత్తు కోసం ఇసుకను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ కోరారు. శుక్రవారం ఆయన రాజపేట విలేకరులతో మాట్లాడుతూ రాజపేట మండలంలో ఇసుక వాగులలో సగం కంటే ఎక్కువ ఇసుక అక్రమ రవాణా వల్ల మాయమైపోయిందని ఆందోళన చెందారు. అక్రమ ఇసుక దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుందన్నారు. పెద్దలుగా చలామణి అవుతున్న కొందరు నాయకులు అక్రమ ఇసుక మాఫియా నిర్వహిస్తున్నారన్నారు. రెవెన్యూ పోలీసు అధికారులను తప్పుతో పట్టించి లక్షల రూపాయలు ఇసుక దందా మాఫియా కొనసాగుతుందని సంతోష్ అన్నారు. కేవలం ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు నేరుగా వచ్చి ఇసుక అనుమతి కోసం దరఖాస్తు చేసుకుంటే ఇందిరమ్మ ఇంటిపేరుతో అక్రమ ఇసుక దందా అరికట్టే అవకాశాలు ఉన్నాయన్నారు. లబ్ధిదారులు రాకుండా ఇసుక వ్యాపారస్తులు నేరుగా కార్యాలయానికి వచ్చి ఒక పర్మిషన్ లెటర్ తో రెండు కంటే ఎక్కువ ట్రాక్టర్లను, రోజు 4 కంటే ఎక్కువ ట్రిప్పులను, నిర్దేశించిన సమయానికి ముందు సమయం తర్వాత కూడా ఇసుక రవాణా చేయడంతో పాటు, ఇతర గ్రామాల్లో ఇతర మండలాల్లో ఇతర జిల్లాల్లో ఇసుక రవాణా కావడంతో అశాంతి కి కారణం అవుతుందన్నారు. దౌర్జన్యం చేసినవారికి ఇసుక దందా కల్పవృక్షమైందని సంతోష్ విమర్శించారు. భవిష్యత్తులో ఇసుక కరువు రాకుండా అధికారులు కట్టుదిట్ట చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికే సగానికి పైగా వాగులలో ఇసుక అక్రమ రవాణాతో మాయమైందని ఆరోపించారు

## ఘనంగా రామన్న జన్మదిన వేడుకలు



*రాజాపేట ఆగస్టు 8 ప్రభాతవార్త*


రాజపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజపేట మండల కేంద్రంలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం ముందు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతూ ఆలేరు నియోజకవర్గ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారిని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ , పట్టణ అధ్యక్షులు బెడిద వీరేశం , జలసాధన సమితి కన్వీనర్ ఎర్ర గోకుల జస్వంత్ , రాష్ట్ర మాజీ సర్పంచుల పోరం ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి , మాజీ జిల్లా ప్రజా ప్రతినిధుల ఫోరం అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య , మాజీ సర్పంచ్ నాగిర్తి గోపాల్ రెడ్డి , సోషల్ మీడియా కన్వీనర్ గంధ మల్ల సురేష్, కుర్రారం గ్రామ శాఖ అధ్యక్షులు రేకులపల్లి మల్లారెడ్డి , మండల సీనియర్ నాయకులు గోపగాని యాదగిరి గౌడ్ , జూకంటి బాలస్వామి , నందా ఐలయ్య , మండల యువ నాయకులు గజ్జల రాజు గౌడుగు రాజు , ఎర్రగుంట కిషన్ కుమార్ , గజం కర్ణాకర్ , బొడ్డు భాస్కర్ , రాగుల నవీన్ , మేడి తరుణ్ తదితరులు పాల్గొన్నారు. కేక్ కట్ చేసి మిఠాయి పంపిణీ చేశారు. బాణాసంచా కాల్చారు.

## రఘునాథపురం శివారులో ఇసుక డంపు స్వాధీనం

*రాజాపేట ఆగస్టు 8 ప్రభాతవార్త*

రాజపేట మండలం రఘునాథపురం గ్రామ రెవెన్యూ శివారిలోని ఓ వ్యవసాయ భావి వద్ద ఇసుక డంపును రెవెన్యూ అధికారులు పోలీసు సిబ్బంది సంయుక్తంగా వెళ్లి స్వాధీనం చేసుకున్నారు. తహసీల్దార్ ఇంద్రాకర్ అనిత ఆధ్వర్యంలో ఆర్ ఐ నర్సింలు జూనియర్ అసిస్టెంట్ ఆనంద్ ఇతర ఉద్యోగులు పోలీసు బృందం కలిసి డంపును స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సమీప రైతుల ద్వారా వివరాలు సేకరించారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపించినట్లు చెప్పారు. కేవలం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పగడ్బందీగా ఇసుక అనుమతి ఇవ్వనున్నట్లు దళారీలకు ఇసుక అనుమతి ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వమని తహసీల్దార్ చెప్పారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం లబ్ధిదారులు మాత్రమే ఇసుక అనుమతి కోసం తహసీల్దార్ కార్యాలయానికి రావాలని ఆమె చెప్పారు.

## వెల వెల బోతున్న రాఖీ దుకాణాలు



*రాజాపేట, ఆగస్టు 8 (ప్రభాతవార్త)*

రాజాపేట మండలంలో రాఖీ దుకాణాలు వెల వెల పోయాయి. గతంలో ఎన్నడు లేని విధంగా రాఖీ విక్రయాలు దారుణంగా పడిపోయాయి. రాజపేట మండల కేంద్రంలో ఎనిమిది చోట్ల వ్యాపారస్తులు ప్రత్యేకంగా టెంటు వేసి రక్షాబంధన్ దుకాణాలను ఏర్పాటు చేసుకున్నారు. టుమారో 5 లక్షల రూపాయలకు పైగా వివిధ రకాల రాఖీలను విక్రయానికి సిద్ధంగా ఉంచగా కనీసం 10!! కూడా విక్రయాలు జరగలేదు. పల్లెలకు వచ్చి పండుగలు చేసుకోవాలనే శ్రద్ధ తగ్గిపోవడం, పల్లెల్లో ఉన్న మహిళలు సైతం ఉచిత బస్సును వినియోగించుకొని ఇతర పట్టణ ప్రాంతాల్లో రాఖీలను కొనుక్కునేందుకు వెళ్లడం, కొందరు ఆన్లైన్ ద్వారా రాఖీలను తెప్పించుకోవడం, పండుగలపై ప్రజలకు ఉత్సాహం తగ్గడం కారణాలతో రాఖీల విక్రయాలు దారుణంగా పడిపోయాయి. దీంతో వ్యాపారస్తులు ఆందోళన చెందుతున్నారు. విక్రయం కానీ 90!! రాఖీలు ఏం చేయాలో అర్థం కాని పరిస్థితుల్లో ఉన్నారు. ఏది ఏమైనా పల్లెల్లో పండుగల వాతావరణం మునిపటి కంటే రాను రాను తగ్గుతూ వస్తున్నట్లు ప్రజలు చెబుతున్నారు.




## శ్రీ షిరిడి సాయి బాబా మందిరంలో వరలక్ష్మి వ్రతాలు



*యాదగిరిగుట్ట, ఆగస్టు 8 (ప్రభాతవార్త)*

యాదగిరిగుట్ట లోని పాతగుట్ట గుట్ట రోడ్డు లో గల శ్రీ షిరిడి సాయి బాబా ప్రసిద్ది దేవాలయంలో శుక్రవారం శ్రావణమాసం సందర్భంగా ప్రత్యేక పూజలను మహిళలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆరుట్ల రాఘవచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించగా శ్రావణమాసం వరలక్ష్మి దేవిని ఆహ్వానించే అద్భుతమైన రోజు కావడంతో వ్రతాలు, నోములు,పూజలు చేసారు. వరలక్ష్మి వ్రత పూజల సందర్భంగా ప్రజలు సుఖ సంతోషాలతో, సకల సౌభాగ్యాలు కలుగుతాయని అర్చక స్వాములు తెలిపారు. స్త్రీలు ఆచరించే ముఖ్యమైన వ్రతం కావడంతో ఈ మాసంలో వచ్చే ఐదు శుక్రవారాలు ముత్తైదువలు విశేష పూజలు నిర్వహిస్తారు. ఏటా మూడవ శుక్రవారం వరలక్ష్మి వ్రతం చేయడం అనవయితీ ఈ సారి రెండవ శుక్రవారం వరలక్ష్మి వ్రతం చేయడం విశేషం. .శ్రావణమాసంలో వరలక్ష్మీ వ్రతం, మంగళ గౌరీ వ్రతం వంటి ముఖ్యమైన పూజలు జరుపుకుంటారన్నారు. శ్రావణమాసంలో వ్రతాలు,నోములు, పూజలు చేయడం వలన సంతోషంగా ఉంటారని సకల సౌభాగ్యాలు కలుగుతాయని ఆలయ అర్చకులు ఆరుట్ల రాఘవచార్యులు తెలిపారు. ఈ కార్యక్రమం లో అధిక సంఖ్యలో స్థానిక భక్తులు పాల్గొన్నారు....

## లోటస్ టెంపుల్ లో సామూహిక కుంకుమార్చన.

*యాదగిరిగుట్ట, ఆగస్టు 8 (ప్రభాతవార్త)*




మహిమాన్విత సకల దేవతా నిలయమైన యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారి ఆలయ చెంతన ఉన్న లోటస్ టెంపుల్ లో శుక్రవారం మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయంగా సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శంకర శర్మ ఆధ్వర్యంలో అర్చక బృందం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆలయ నిర్వాహకులు ఉచితంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. మహిళలు 40 మంది ఈ కార్యక్రమంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ సామూహిక అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. శ్రావణమాసంలో ప్రతి శుక్రవారం ఉచిత సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, నాలుగవ శుక్రవారం సామూహిక వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహిస్తున్నట్లు ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగానే భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. లోటస్ టెంపుల్ శాశ్వత గౌరవ అధ్యక్షులు పొద్దుటూరి నరసింహారావు, ప్రధాన కార్యదర్శి బెజగం వెంకట నరసయ్య, కోశాధికారి బచ్చు వందేశ్వర్, సహాయ కార్యదర్శి ఇమ్మడి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు బెజగం శివకుమార్, కార్యదర్శి ఉప్పల రమేష్, పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈనెల 22వ తేదీన శుక్రవారం నిర్వహించే సామూహిక వరలక్ష్మి వ్రత పూజల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు. అనంతరం సామూహిక అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సూర్యాపేట వార్త

## ఘనంగా శ్రావణ శుక్రవారం పూజలు

*తిరుమలగిరి ఆగస్టు 8 ప్రభాతవార్త.*

శ్రావణమాసం మూడవ శుక్రవారం పురస్కరించుకొని తిరుమలగిరి మండల కేంద్రంలోని శ్రీ గణేష్ దేవాలయంలో శుక్రవారం నాడు మహిళలు వరలక్షి మ్మ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు కిరణ్ శర్మ తెల్లవారుజామునే తిరుమల హిల్స్ లోని సాయిబాబాకు మరియు గణేష్ టెంపుల్ లో గణేష్ కు ప్రత్యేక పూజ అభిషేకం నిర్వహించారు. భక్తులు సమర్పించిన పట్టు వస్త్రములు స్వామివారికి అలంకరించి ప్రత్యేక పూజ నిర్వహించారు. ఆలయం లోపల మహిళలు అమ్మవారి శ్రీ చక్రంకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు ఉద్యాపన వ్రతం నిర్వహించారు. అమ్మవారికి వడిబియ్యం పోశారు. శ్రావణ మాసం రెండవ శుక్రవారం కావడంతో వరలక్షీ మ్మ వ్రతం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని



ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఒకరికి ఒకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. అమ్మవారినీ ప్రత్యేక ఊయలలో పవళింపు సేవా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సాయన్న ముదిరాజ్ జన్మదిన వేడుకలు

*తిరుమలగిరి ఆగస్టు 8 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మండలంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పండగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు తిరుమలగిరి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు అనంతరం హలో ముదిరాజ్ చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మేడాబోయిన యాదగిరి మేడబోయిన యాదగిరి (స్వామి) తోట ఉపేందర్ దొంతర బోయిన నరసింహ ఈదునూరి యాకయ్య ఈదునూరి మహేష్ !! నరేష్ కే సురేష్ ఎం నరసయ్య జి శ్రీనివాస్ ఎం మహేష్ ఎం అంజయ్య ఎం ఉప్పలయ్య బి బబుల్ ఎం సుమంత్ జి వెంకటేష్ వీ మహేష్ మెడబోయిన యాకయ్య భాష బోయిన జయపాల్ ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జున పాఠశాలలో ఘనంగా రాఖి పండుగ వేడుకలు

*నూతనకల్.. ఆగస్టు 08 ప్రభాతవార్త..*

మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో రాఖీ పండుగ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఒకరికి ఒకరు పండుగ శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు విద్యార్థినిలు విద్యార్థులకు రాఖీ కట్టి మిఠాయిలను పంచారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయడంతో పాటు వారికి సోదర భావాన్ని పెంపొందించే దిశగా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. రాఖీ పండుగ సోదర,సోదరీమణుల పండుగ అని, అన్నాచెల్లెళ్ల ప్రేమానురాగాలకు ప్రతీక ఈ రాఖీ పండుగ అని తెలిపారు.రాఖీ పండగ



సోదర భావంతో కుల మత భేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ జరుపుకునే పండుగ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్షి మ్మ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్,బిక్కి రామన్న,మొగుళ్ల వెంకటనారాయణ,మహమ్మద్ మతిన్,మొగుళ్ళ మధుసూదన్, రమేష్,వెంకట్, ప్రియాంక,రాజేశ్వరి,నవ్య, సునీ ్,యాస్మిన్,హేమలత, ప్రియాంక,పావని,స్వప్న,అనూష, శృతి,వి ద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

*సూర్యాపేట, ఆగస్టు 08 , ప్రభాతవార్త:*



స్వాతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు. కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా ఎస్పి కే నరసింహ, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ స్వాతంత్ర దినోత్సవం ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ వారు పరియడ్ కి సంబంధించి ఏర్పాటు చేయాలని, గ్రౌండ్ ఆర్!! బి శాఖ, స్టేజ్ ఏర్పాట్లు, స్వాతంత్ర సమరయోధుల జాబితా తయారు చేయాలని ఆర్డీవోకు సూచించారు, హెల్త్ డిపార్ట్మెంట్ హెల్త్ క్యాంపు పెట్టాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు,108 వాహనం అందుబాటులో ఉంచాలని, మున్సిపాలిటీ శాఖ వారు త్రాగు నీరు, శానిటేషన్ చేయాలని ఉపన్యాస ప్రతులు సిపిఓ తయారు చేయాలని, ఫైర్ డిపార్ట్మెంట్ ఫైర్ సేఫ్టీ పరికరాలతో సిద్ధంగా ఉండాలని, విద్యుత్ సరఫరా ఎలక్ట్రిసిటీ వాళ్ళు చూసుకోవాలని కలెక్టర్ అన్నారు.డిఆర్డిఏ, మెప్మా, బి డబ్ల్యు ఓ, విద్యాశాఖ, వ్యవసాయ శాఖ, పశుసంవర్ధక శాఖ, లేబర్,ఇండస్ట్రీస్ , ఇరిగేషన్, హౌజింగ్, హెల్త్ డిపార్ట్మెంట్, ఫైర్, ఎస్సీ ఎస్టీ మైనారిటీస్, బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ల వారు తమ శాఖకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేయాలని, పోలీస్ డిపార్ట్మెంట్ వారు షీ టీమ్స్, భరోసా ఆయుధాలు స్టాల్స్ ఏర్పాటు చేయాలని, సాంస్కృతి కార్యక్రమాలు 25 నిమిషాలు మించ రాదని, బాల భవన్, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు అవకాశం ఇవ్వాలని, కష్టపడి పని చేసిన ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే ప్రశంస పత్రాలు ఇచ్చుటకు సంబంధించిన శాఖ అధికారులు ప్రతిపాదనలు పంపాలని , స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో తప్పనిసరిగా ప్రతి ఉద్యోగి పాల్గొనాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి రాంబాబు, సూర్యాపేట ఆర్డిఓ వేణు మాధవ్, మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హన్మంతరెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడే రాఖి

*తిరుమలగిరి ఆగస్టు 8 ప్రభాతవార్త*



నేడే రాఖి రాఖి పండుగ సందర్భంగా అన్న చెల్లెల పత్రిక రాఖీ పండుగ అక్క తమ్మునికి రాఖీ కడుతుంది చెల్లె అన్నకు రాఖీ కడతారు పురాతన నుంచి వస్తున్న సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని పెంచే ఈ రాఖీ పండుగ సందర్భంగా అన్న చెల్లి అక్క అన్నా తమ్ముడు కలుసుకొని ఒకరికి ఒకరు ప్రేమానురాగాలు పంచుకుంటారు నాటు నుండి వస్తున్న సంస్కృతి సంప్రదాయాన్ని ఇప్పటికీ దేశంలో రాఖీ పండుగను ఎంతో అత్యంత వైభవంగా జరుపుకుంటారు ఈ రాఖీ పండుగ సందర్భంగా ఎక్కడ ఉన్న అన్నా చెల్లెలు కలుసుకొని రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేసుకుంటారు అన్నాచెల్లెళ్ల అనుబంధమే ఈ రాఖీ పండుగని పెద్దలు చెప్పిన పండుగ ఈ రాకి నాటినుండి నేటి వరకు కూడా ఆనవాయితీగా వస్తున్న ఈ రాఖీ పండుగ సందర్భంగా అన్నా చెల్లెలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకుంటారు.

## ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక ఉచితం

### వర్షాకాలంలో ముందస్తు ఏర్పాటు చేసుకోవాలి

*.సూర్యాపేట, ఆగస్టు 08, ప్రభాతవార్త:*

ఇందిరమ్మ ఇళ్లకు ఇసుకను ఉచితంగా ప్రభుత్వం అందజేస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు .శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా ఎస్పీ కె. నర్సింహతో కలిసి .జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు.వానాకాలం ప్రారంభమైనందున ఇసుక కు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, హౌసింగ్, శాఖ,ఎంపీడీవోలు, తహసిల్దార్లతో సమన్వయం చేసుకుంటూ ఏ గ్రామానికి ఎన్ని ఇండ్లు అనుమతి ఇచ్చారో దానికి సరిపోను ఇసుక ఏర్పాటు చేసుకోవాలని, అలాగే మైనింగ్ శాఖ సహాయంతో ఇసుక బజారులను ఏర్పాటు చేసేందుకు ఆర్డీవోలు, తహసిల్దారులు స్థలాలను గుర్తించాలని అన్నారు.నాగారం పెరబోయిన గూడెం అప్రోచ్ రోడ్డుకు ప్రతిపాదనలు పంపాలని పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లను ఆదేశించారు. జిల్లాలో చేపడుతున్న జానపహాడ్,బెట్ట తండా, ముత్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్లకు, మున్నేరు వాగు రక్షణ గోడకు ఇరిగేషన్ శాఖ కు ఇసుక అనుమతి ఇవ్వాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.జిల్లాలో ఎక్కడైనా ఇసుక అక్రమంగా డంపు చేస్తే అలాంటి ప్రాంతాలను గుర్తించి వెంటనే సీజ్ చేసి అట్టి ఇసుకను ఇందిరమ్మ,ఇండ్లకి,కేటాయించాలని అధికారులను ఆదేశించారు.ఇసుక రీచ్ లలో ఆధునాతన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అనుమతి లేని ట్రాక్టర్లు ఇసుక తరలిస్తే మొదటిసారిగా 5000 ,రెండో సారి 15000, మూడోసారి 25000, నాలుగోసారి గుర్తిస్తే సీజ్ చేయడం జరుగుతుందని, అదేవిధంగా సాండ్ టాక్సీ నుంచి తొలగించడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. స్థానికంగా ఉన్న వాగులలో ఇసుక రీచ్ లను గుర్తించి వెంటనే ప్రతిపాదనలు పంపాలని అధికారులకు సూచించారు. జిల్లా ఎస్పీ కే. నరసింహ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నుండి సూర్యాపేట జిల్లాలోకి ఇసుక రవాణా అనుమతి లేదని, రెవెన్యూ పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో ఇసుక అక్రమ రవాణాను ఎప్పటికప్పుడు అరికడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి రాంబాబు, డి ఎఫ్ ఒ సతీష్ కుమార్,డి ఆర్ డి ఒ పిడి వి.వి. అప్పారావు,ఆర్డీవో వేణుమాధవ్,డి పి ఒ యాదగిరి,ట్రాన్స్ పోర్ట్ అధికారి జయప్రకాశ్ రెడ్డి, సి .సూపరింటిండెంట్ శ్రీనివాసరాజు,తహసీల్దార్ లు, మైనింగ్ అధికారులు, భూగర్భ జల అధికారులు, తదితరులు హాజరయ్యారు.



## సద్దల చెరువు పై ఆహ్లాదకర వాతావరణం ఏర్పాటు

*సూర్యాపేట, ఆగస్టు 08, ప్రభాతవార్త:*

సద్దల చెరువు పై ఆహ్లాదకర వాతావరణం ఏర్పాటు చేయుటకి ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. శుక్రవారం సూర్యాపేట పట్టణంలోని సద్దల చెరువును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సద్దల చేరువు కట్టపై మొక్కలు నాటాలని , అక్కడికి వచ్చే సందర్శకులకు ఎలాంటి ఆ సౌకర్యం జరగకుండా చూడాలని అధికారులకు సూచించారు

# సీతారామచంద్ర స్వామి దేవాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు





**చౌటుప్పల్, ఆగస్టు 8 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శ్రావణమాసం రెండో శుక్రవారం సందర్భంగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మహిళా భక్తులచే సామూహిక వరలక్ష్మీదేవి వ్రతాలను ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు పెద్ది సుధాకర్ శర్మ వేద మంత్రోత్సవాల మధ్య 400 మంది మహిళలు వరలక్ష్మీ వ్రత పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ల మురళి మాట్లాడుతూ భారీ ఎత్తున మహిళా భక్తులు ఆలయానికి తరలి వచ్చి వరలక్ష్మీ వ్రతాలను పూర్తి చేయడంతో ఆ మహిళలకు అమ్మవారి ఆశిస్సులు ఉండాలని కోరుకున్నారు. వేడుకల్లో ఆలయ ధర్మకర్తలు కాంశెట్టి చంద్రశేఖర్ గుప్తా, గుర్రం వెంకటేశం, వర్కాల వెన్నెల రవి, తూర్పుంటి నరిసంహా, మహిళా భక్తులు చింతల విజయలక్ష్మీ, చింతల కరుణశ్రీ, ఉప్పల కుసుమ, ట్రినిటీ స్కూల్ ప్రిన్సిపల్ ఉజ్జని మంజుల, డైరెక్టర్ కృష్ణారావు, బత్తుల లత, దేవరపల్లి కరుణ, నిర్మల, ఉప్పల దీపిక, కాసాని ఐలమ్మ, బద్దం స్వప్న, సాధన, సింగిరెడ్డి రజిత, విశ్వనాధుల జాన్సీ, బొబ్బిళ్ల యశోద, వరగంటి మమత, బడుగు గౌరీశ్వరీ, వీరమల్ల అశ్విని, చెరుకు జయ, లలిత, దాచెపల్లి లక్ష్మీ, జెల్లా సుజాత, మన్నె శివరాణి, పెద్ది స్వాతి, లక్ష్మీ, వనపర్తి పావని, లావణ్య, ప్రగతి, రాజపేట శ్రీలత, గంజి అనుసూయ, స్వాతి, అర్చకులు రోహిత్‌మిశ్రా తదితరులున్నారు.




# నేలపట్లలో తప్పిన పెను ప్రమాదం

**ఆకస్మాత్తుగా పెరిగిన వరద ప్రవాహం**
**ఊపిరి పీల్చుకున్న బాధిత కుటుంబాలు**
**వాగులో కొట్టుకపోయిన కారు**
**సంఘటన సమయంలో కారులో ఏడుగురు**
**సురక్షితంగా బయటపడిన ప్రయాణికులు**
**వాగులో చెట్టుకుకు తట్టి నిల్చిపోయిన కారు**

**చౌటుప్పల్, ఆగస్టు 8 ప్రభాతవార్త**



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలో పెను ప్రమాదం తప్పింది. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నేలపట్ల, జైకేసారం గ్రామాల మధ్య గల ఈదుల వాగు ప్రవాహం రాత్రి సమయంలో అంతకు అంతకు పెరిగిపోయింది. చౌటుప్పల్‌కు చెందిన ఉబ్బు లింగస్వామి వర్కట్‌పల్లిలోని తన సమీప బంధువు ఇంట్లో ఉన్న వివాహ వేడుకల్లో పాల్గొనేందుందుకు వెళ్లాడు. పెండ్లికి సంబంధించిన సామాగ్రిని చౌటప్పల్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో కారులో చేరవేశారు. తిరిగి వర్కట్‌పల్లికి వెళ్తున్న క్రమంలో రాత్రి కురుస్తుంది. ఆ సమయంలో పెద్దకాపర్తికి చెందిన లింగస్వామి సోదరి జక్కల మమత తన కుటుంబ సభ్యులతో కలిసి రెండు మోటార్ సైకిల్స్‌పై వర్కట్‌పల్లికి వస్తున్న క్రమంలో అస్సోనిగూడెం వద్దకు రాగానే వర్షం ఎక్కువైంది. వెంటనే సోదరుడు లింగస్వామికి సమాచారం తెలుపడంతో కారును తీసుకుని వారు నిల్చున్న అస్సోనిగూడెంకు వెళ్లి వారిని కారులో ఎక్కించుకుని వస్తున్నాడు. ఈదుల వాగు వద్దకు రాగానే వరద ఉధృతి



పెరిగిపోయింది. రోడ్డుపై వర్షంకు ఏర్పడిన గోతులోకి టైర్ పడటంతో ఒక్క సారిగా కారును నిలిపాడు. దీంతో భయాందోళనకు గురైన కారులోని వ్యక్తులు కిందికి దిగి వరదను దాటుకుంటూ సురక్షితంగా బయటికి వెళ్లిపోయారు. కారులో ఉన్న అందరు కిందికి దిగిపోవడంతో కారు వరద ఉధృతికి కాలువలోకి కొట్టుకపోయింది. కొద్ది దూరం కొట్టుకపోయి చెట్టుకు తట్టి నిల్చిపోయింది. పెళ్లికి వస్తున్న మమతకు చెందిన ఓ బ్యాగు కారులో నుంచి తీయకపోవడంతో కారుతో పాటు బ్యాగు వరదల్లో కొట్టుకపోయింది. ఆ బ్యాగులో మమతకు చెందిన 5 తులాల బంగారు ఆభరణాలు, పిల్లల బట్టలు ఉన్నాయి. శుక్రవారం మధ్యహ్నాం వాగులో ఇరుక్కపోయిన కారును తాళ్ల సహాయంతో బయటికి తీసే ప్రయత్నం చేయగా వరద ఉధృతి పెరుగడంతో తీయలేకపోయారు. ప్రమాద సంఘటన తెలుసుకున్న చౌటుప్పల్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్ పోలీసు సిబ్బందితో అప్రమత్తమై అక్కడికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

# మార్కండేయ స్వామి ఆలయంలో వరలక్ష్మీ వ్రతాలు

**చౌటుప్పల్, ఆగస్టు 8 ప్రభాతవార్త**

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ శివభక్త మార్కండేయ స్వామి దేవాలయంలో శుక్రవారం శ్రావణమాసం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలను కన్నుల పండుగా నిర్వహించారు. వందలాది మంది మహిళా భక్తులు పాల్గొని కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు వాయనం సమర్పించారు. వేడుకల్లో ఆలయ అధ్యక్షులు గోశిక నర్సింహా-వెంకటలక్ష్మీ, ప్రధాన కార్యదర్శి గోశిక బావనారుషి-దివ్య, ఉపాధ్యక్షులు గంజి వెంకటేశం, సహాయ కార్యదర్శి వనం హరిక్రిష్ణ, సాంస్కృతిక కార్యదర్శి గోశిక పూర్ణచందర్, కార్యవర్గ సభ్యులు రుద్ర యాదగిరి, పాపని రామకృష్ణ, నోముల శ్రీలత రఘునాద్, ధర్మకర్తలు గోశిక విఠలేశ్వర్, వనం ధనుంజయ్య, గోశిక భిక్షపతి, పిల్లలమర్రి జగతయ్య, గోశిక పురుషోత్తం, గోశిక కుమార్, బడుగు సావిత్రి, కోనం వినోద, మద్దెలమ్మ గుడి ప్రధాన కార్యదర్శి గోశిక అంజయ్య, ఆలయ ప్రధాన అర్చకులు గంజి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.



# ఆంజనేయస్వామి దేవాలయంలో చీరె, సారె

**హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 8 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ పట్టణంలోని అభయాంజనేయస్వామి దేవాలయంలోగల





సీతమ్మ, లక్ష్మి అమ్మవార్లకు శ్రావణ 3వ శుక్రవారం సందర్భంగా వాసవి క్లబ్, వాసవి వనితాక్లబ్ లెజెండ్‌ల ఆధ్వర్యంలో చీరె సారె వడి బియ్యం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా వాసవి క్లబ్ ఇం టర్నేషనల్ అధ్యక్షుడు ఇరుకుల రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ ఎల్‌వి.కుమార్,జిల్లా గవర్నర్ రాచకొండ విజయలక్ష్మిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ ఎస్ఐ ఆస్పత్రిలో ఫ్రిజ్ నిర్వహణకు రూ.10 వేల చెక్కును డాక్టర్ చీదెళ్ల నాగేంద్రకు అందించారు. ఈ కార్యక్రమంలో బిక్కుమళ్ల కృష్ణ,వెంపటి శబరి,సతీ ష్,వాసవి క్లబ్ అధ్యక్షుడు కరాలపాటి పాపారావు,ప్రధాన కార్యదర్శి వీరవెల్లి వెంకటేశ్వర్లు,వాసవి వనితాక్లబ్ పట్టణ అధ్యక్షురాలు పొలిశెట్టి ఝాన్సీరాణి వె ంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి తిపిరిశెట్టి ప్రవల్లిక హరీష్,ఆసి,పయిడిమర్రి సతీష్,వంగవీటి లోకేష్,జడ్‌సి రాంనరేష్,దానా నాగేశ్వరరావు,మట్టపల్లిశ్రీమన్నా రాయణ,కాలంగి చిననర్సింహారావు,పెండ్యాల నాని,బూరుగ శ్రీను,దోర్నాల దయాకర్, పావని, నిత్యశ్రీ,కరాలపాటి ఈశ్వరమ్మ,మానస,లక్ష్మి పా ల్గొన్నారు.

## పెన్షన్ దారుల సన్నాహక సభను జయప్రదం చేయండి

**చౌటుప్పల్, ఆగస్టు 8 ప్రభాతవార్త**



మునుగోడు, నకిరేకల్ నియోజవర్గాల స్థాయి చేయూత పెన్షనన దారుల సన్నాహాయ సభను ఈ నెల 11న చిట్యాలలో నిర్వహించడం జరుగుతుందని, అధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏఐసిసి ఎన్నికల హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాగులకు వెంటనే రాజకీయ రిజర్వేషన్లు ప్రకటిస్తూ చట్ట సవరణ అర్డినెన్స్ ఆదేశాలు జారీ చేయాలన్నారు. వికలాంగులకు రూ.6 వేలు, ఇతర ఆసరా పెన్షన్లకు రూ.4 వేలు, తీవ్ర అంగవైకల్యం కలిగిన వికలాంగులకు రూ.15 వేల చొప్పున పెన్షన్లు అందించాలన్నారు. సాన్నహాయ సభకు మందకృష్ణ మాదగ హాజరౌతున్నారని, అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## ట్రినిటీ స్కూల్‌లో సామూహిక రక్షా బందన్ వేడుకలు

**చౌటుప్పల్, ఆగస్టు 8 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని ట్రినిటీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం చిన్నారులు సామూహిక రక్షా బందన వేడుకలను నిర్వహించారు. సాంప్రదాయ దుస్తులను ధరించి బాలికలు బాలురకు రంగు రంగుల రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా ట్రినిటీ స్కూల్ ప్రిఇన్సపల్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి ప్రాముఖ్యతను వివరించారు. వేడుకల్లో పాఠశాల చైర్మన్ కెవిబి.కృష్ణారావు, ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా చందన స్కూల్‌లో శుక్రవారం చిన్నారులు సామూహిక రక్షా బందన వేడుకలను నిర్వహించారు. బాలికలు బాలురకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అవ్వారు రామేశ్వరీ, ఉపాద్యాయునీలు కె.స్వప్న, పద్మ, స్వప్న, అర్చన, జగదీశ్వరీ, కవిత, దీప, లావణ్య, ఉష, తేజ, సంధ్యారాణి తదితరులున్నారు.

# షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం..

**హుజూర్ నగర్ రూరల్, ఆగస్టు 08, ప్రభాతవార్త.**

.మండలంలోని లింగగిరి గ్రామానికి చెందిన తురక నాగలక్ష్మి మ్మ అనే మహిళ ఇల్లు కరెంటు షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధమైంది. గురువారం రాత్రి ఉరుములు మెరుపులతో కురిసిన వర్షానికి షార్ట్ సర్క్యూట్ అయి ఇంట్లో నిప్పంటుకుంది. ఇంట్లో ఉన్న ఫ్రిజ్,కూలర్,దుస్తులు, పుస్తకాలు, ఇతర వస్తువులు దగ్ధమయ్యాయి. గమనించిన ఇరుగు ,పొరుగు వారు మంటలను చల్లార్చారు. ఇల్లు పూర్తిగా దగ్ధం కావడంతో తురక నాగలక్ష్మి మ్మ కుటుంబం కట్టుబట్టలతో బయటే ఉన్నారు. గతంలో బాధితురాలి భర్త పొలంలో కరెంట్ షాక్ తో మృతి చెందాడు. నాగలక్ష్మి మ్మకి ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నాడు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.



# బూరుగడ్డ దేవాలయం లో సామూహిక వరలక్ష్మి వ్రతం..

**హుజూర్ నగర్ రూరల్, ఆగస్టు 08,ప్రభాతవైర్త**

మండలంలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆదివారాహ లక్ష్మీ మ్మనరసింహ వేణుగోపాల స్వామి దేవాలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా దేవాలయంలో మహిళా భక్తులు సామూహిక వరలక్ష్మీ వ్రతాలు చేశారు. శ్రీ గోదాదేవి అమ్మవారికి పంచామృత అభిషేకము, పట్టు చీరల అలంకరణ, పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు .అమ్మ వారికి ఉదయం సుప్రభాత సేవ, ఆరాధన, అభిషేకం, పుష్పాలంకరణ, వరలక్ష్మీ వ్రతకల్పం, ఆరగింపు ,మంగళ శాసనం తదుపరి తీర్థ ప్రసాద గోష్టి జరిపారు .ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్,వేముల నరసింహారావు, కోలా కృష్ణ ప్రసాద్,పెనుబేల్లి హనుమంతరావు,మేరిగా కవిత, ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్ మ్మణ రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, పి శ్రీనివాసచార్యులు, కొత్త శ్రీనివాసరావు,యరగాని నరసింహారావు, బాలబోయిన అంజయ్య, జెనిగల శ్రీనివాస్,అనసూర్యమ్మ, ఉషారాణి, అరుణమ్మ, లక్ష్మి, నాగమణి. రాములమ్మ,ఆలయ సిబ్బంది, పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పార్లమెంటులో చట్టం చేయాలి

భువనగిరి రూరల్ ఆగస్టు 8 ప్రభాతవార్త

:బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని జిల్లా కేంద్రంలోని ప్రిన్స్ చౌరస్తాలో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దీక్ష నిర్వహించారు. దీక్షా శిబిరం వద్దకు పోలీసులు చేరుకొని దీక్షా శిబిరం వద్ద ఉన్న టెంట్ ను కూల్చి వేసి అక్కడ ఉన్న సిపిఎం జిల్లా కార్యదర్శి, నాయకులతో వాగ్వాదం చేసి అక్రమ అరెస్టులు చేయడంతో జిల్లా నాయకత్వం దీక్షా శిబిరాన్ని సిపిఎం కార్యాలయానికి మార్చి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అధ్యక్షతన దీక్ష కొనసాగించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ జహంగీర్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి గవర్నర్ ఆమోదానికి పంపినప్పటికీ గవర్నర్ ఆమోదించలేదని. ఈ రిజర్వేషన్లు చట్టబద్ధం కావాలంటే రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని ఈ విషయాన్ని పార్లమెంటులో చర్చించి చట్టం చేయాల్సిన బాధ్యత బిజెపి కేంద్ర మంత్రులదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై ఏకపక్షంగా వెళ్లకుండా అఖిలపక్ష సమావేశం ఏర్పాటుచేసి బిజెపి ప్రభుత్వంపై ఒత్తిడిని పెంచాలని డిమాండ్ చేశారు. పోలీసుల తీరును నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు, అభ్యుదయవాదులు, ప్రజాతంత్ర వాదులు,సిపిఎం నాయకుల అక్రమ



అరెస్టులను ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, బూరుగు కృష్ణారెడ్డి, జెల్లెల పెంటయ్య, జిల్లా కమిటీ సభ్యులు సిర్పంగి స్వామి, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మాయ కృష్ణ, బోలగాని జయరాములు, బొల్లు యాదగిరి, బొడ్డుపల్లి వెంకటేష్, గంగదేవి సైదులు, మద్దేపూరం రాజు, గడ్డం వెంకటేష్, బల్గూరి అంజయ్య, కోట రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరలక్ష్మి వ్రతంలో మార్కెట్ చైర్మన్.



తిరుమలగిరి ఆగస్టు 8 ప్రభాతవార్త

తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఎల్సోజు చామంతి నరేష్ శ్రావణ శుక్రవారం సందర్భంగా వారి స్వగృహంలో వరలక్షి ్మ వ్రతం కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ పూజా కార్యక్రమంలో కుటుంబ సభ్యులు తదితరులున్నారు.

# ఘనంగా శ్రావణ శుక్రవారం పూజలు



సూర్యాపేట టౌన్, ఆగస్ట్ 08, ప్రభాతవార్త

శ్రావణమాసం మూడవ శుక్రవారం పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో శుక్రవారం శ్రీ సంతోషిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు ఇ రువంటి శివరామకృష్ణ శర్మ తెల్లవారుజామునే శ్రీ సంతోషిమాతకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. భక్తులు సమర్పించిన పట్టు వస్త్రములు అమ్మవారికి అలంకరించి ప్రత్యేక కుంకుమార్చనలు నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో గల శ్రీ చక్రంకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ సంతోషిమాత ఉద్యాపన వ్రతం నిర్వహించారు. అమ్మవారికి వడిబియ్యం పోశారు. శ్రావణ మాసం రెండవ శుక్రవారం కావడంతో వరలక్షీ ్మ వ్రతం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శించుకొని చీరలు రవికలు సమర్పించి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఒకరికి ఒకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. అమ్మవారినీ ప్రత్యేక ఊయలలో పవళింపు సేవా కార్యక్రమం నిర్వహించారు సాయంత్రం వేళ వైభవలక్షి ్మ వ్రత నిర్వహించారు. రుద్రహోమం, లలితా హోమం నిర్వహించారు.రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి సతీమణి పటేల్ లావణ్య దేవాలయంలో జరిగిన వరలక్షీ ్మ వ్రతంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్ కోశాధికారి పాలవరపు రామమూర్తి ఉప కోశాధికారి కొత్తా మల్లి కార్జున్,బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య,దేవర శెట్టి సోమయ్య సోమ శ్రీశైలం.బేలిదే అశోక్ ,పబ్బాప్రకాశరావు బ్రాహ్మండ్ల శివప్రసాద్, నూక రవి శంకర్, గోపారపు రాజు, మహంకాళి ఉపేందర్ ,తోట లచ్చయ్య, బ్రాహ్మండ్లపల్లి నాగమణి, కర్నాటి సూర్యకళ,గాయం శ్రీదేవి, తెడ్ల పల్లవి,దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

.తుంగతుర్తి . ఆగస్టు 8.ప్రభాతవార్త



మేను ప్రకారం భోజనం అందించాలని జిసిడివో పూలన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను కలెక్టర్ ఆదేశాల ప్రకారం సందర్శించి ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ స్టోర్ రూమ్ ను పరిశీలించి సరుకులు అన్నీ ఉన్నాయా లేవా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు .సరుకులు అయిపోతే వెంటనే కాంట్రాక్టర్ ద్వారా తెప్పించుకోవాలని సూచించారు. విధుల పట్ల నిరక్ష ్యంగా ఉండకూడదని అన్నారు.అందరూ సమయపాలన పాటించాలన్నారు .పాఠశాలను పరిశుభ్రంగా ఉంచి విద్యార్థుల ఆరోగ్యానికి తోడ్పడాలని సూచించారు కార్యక్రమంలో ఎస్ ఓ కల్పన పాల్గొన్నారు.

# ఘనంగా వరలక్ష్మీవ్రత వేడుకలు

నార్కట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 8




శ్రావణ శుక్రవారం సందర్భంగా నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలోని బస్టాండ్ వెనుకగల శివాలయంలో వరమహాలక్ష్మీ వ్రతం అంగరంగ వైభావంగా నిర్వహించారు.అర్చకులు శాస్త్రోకతంగా వ్రతవిధానాన్ని వివరిస్తూ అమ్మవారి వ్రతాన్ని మహిళల చేత ఆచరింపచేశారు.అనంతరం అమ్మవారి సన్నిధి లో మహిళలు ఒకరికి ఒకరు వాయనం ఇచ్చి పుచ్చుకున్నారు.ఇట్టి కార్యక్రమంలో శివాలయం ఛైర్మెన్ పుల్లెంల శ్రీనివాస్ గౌడ్ మంగమ్మ దంపతులు,ఆలయ అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ కళ్యాణి దంపతులు, ధర్మకర్తలు జెరిపోతుల పద్మ, కర్నాటి రమాదేవి, తెల్సురి సత్తమ్మ, మాజీ సర్పంచ్ దూది మెట్ల స్రవంతి, భక్తులు కడారి జయసుధ, మంజుల ,శోభ రాణి తదితర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విష సర్పాల వలయంలో ప్రాథమిక పాఠశాల

## . బిక్కు బిక్కు మంటూ చదువుకుంటున్న విద్యార్థులు... భయాందోళనలో తల్లిదండ్రులు.... ప్రహరి గోడ లేక పాముల పుట్టగా మారిన పాఠశాల ఆవరణ

. బొమ్మలరామారం ఆగస్టు 8 ప్రభాతవార్త :



యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం లోని వాలు తండ గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల విష సర్పాల వలయంలో చిక్కుకుంది వివరాల్లోకి వెళ్తే పాఠశాల ఆవరణలో ప్రహరీ గోడ లేక పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా లేక పాములు పుట్టలుగా ఏర్పాటు చేసుకొని పదుల సంఖ్యలో తరగతి గదిలో నివాసం ఏర్పరచుకున్నాయి దానితో విద్యార్థులు ఉపాధ్యాయులు తీవ్రమైన భయాందోళనకు గురవుతున్నారు ప్రహరీ గోడ లేక పాములు పుట్టగా మారాయని విద్యార్థులను స్కూలు పంపాలంటే భయంగా ఉందని వారి తల్లిదండ్రులు అంటున్నారు ఇప్పటికైనా ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ స్పందించి ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు కేటాయించాలని విద్యార్థుల తల్లిదండ్రులు వేడుకుంటున్నారు...

# మనసారా మనసారె.

నార్కట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 8



ఆర్యవైశ్యుల కులదైవం వాసవి మాత సన్నిధిలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శ్రావణమాసం శుక్రవారం వరమహాలక్ష్మి వ్రతం సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు.వరలక్ష్మి దేవి వేడుకలు సందర్భంగా. నార్కట్పల్లి ఆర్యవైశ్య వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నార్కట్ పల్లి శివారులో గల అమ్మల కోవెల దేవాలయంలో కొలువుదీరిన ఆర్యవైశ్యుల ఇలవేల్పు వాసవి మాతకు మసారా మనసారే అంటూ చీర సారె సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి సన్నిధిలో చీర సారె సమర్పించిన వారందికీ వాసవి మాత ఆశీస్సులు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాని అన్నారు ఆలయ చైర్మన్ దేవరశెట్టి నారాయణ.ఆలయ అర్చకులు సత్యచక్రశర్మశాస్రోక్తంగా పూజలు నిర్వహించి అందరికీ ఆశీస్సులు అందించారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించిన బండారు రాంబాబు రాజ్యలక్ష్మి దంపతులకు అమ్మవారి ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు.

# మహిళ దొంగ అరెస్టు.. చోరీ సొత్తు రికవరీ

.తిరుమలాయపాలెం, ఆగస్టు 06(ప్రభాత వార్త)

స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చోరీ కేసును పోలీసులు చేధించారు.ఆమె నుంచి చోరీ సొత్తును రికవరీ చేశారు.బుధవారం పోలీస్ స్టేషన్ లో ఎస్సై కూచిపూడి.జగదీష్ చోరీకి సంబంధించిన వివరాలు వెల్లడించారు.తిరుమలాయపాల డోర్నకల్ మండలం చిలుకోడు గ్రామానికి చెందిన వారి బంధువుల అమ్మాయే ఈ చోరీకి పాల్పడినట్లు విచారణలో వెల్లడైందని తెలిపారు.

# అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు

నార్కట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 8

పట్టణంలోని న్యూ ఎస్సీ కాలనీ కమిటీ హాల్ దగ్గర వెలసిన ఉప్పలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు జాల మంజుల సైదులు యాదవ్.అమ్మదయతో అందరూ మంద గోపాల్ ,లింగాల ముత్తయ్య, కురం యాదయ్య ,యూత్ కాంగ్రెస్ నాయకులు బకరం జానీ, లింగాల ఇందిరా తదిరదులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు నమ్మకం కలిగేలా వైద్యం చేయాలి

*బీబీనగర్, ఆగస్టు 8 ప్రభాతవార్త:*

ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ డెలివరీల సంఖ్య పెంపొందించేందుకు కృషి చేయాలని, ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల మీద నమ్మకం కలిగేలా వైద్యం చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలో నూతన ప్రైమరీ హెల్త్ సెంటర్ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ హనుమంత రావు శుక్రవారం పరిశీలించారు. ఆసుపత్రి భవనంలో ఉన్న రూమ్ ల లో ఇంకా పెండింగ్ లో ఏం పనులు ఉన్నాయి అని పరిశీలించారు. బిల్డింగ్ ముందు ఉన్న ఖాళీ స్థలం లెవల్ చేసి ,కొత్త గేటు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. మిగిలిన పనులు త్వరగా పూర్తిచేసి వారం రోజుల లోగా ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సదరు కాంట్రాక్టర్ ని ఆదేశించారు. అనంతరం మండలం కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నిఆకస్మికంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు తనిఖీ చేయడం జరిగింది. అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించి డాక్టర్, సిబ్బంది ఎంత మంది విధులకు హాజరు అయ్యారాని పరిశీలించారు. ఓపికి ఎంత మంది పేషెంట్లు వచ్చారని వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. గత నెల లో ఎన్ని నార్మల్ డెలివరీ అయ్యాయని , ఇంకా ఎన్ని ఈ డి డి లు ఉన్నాయి అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి లో



నార్మల్ డెలివరీ ల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. మందుల స్టాక్ ను పరిశీలించి, అన్ని మందులను అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. మండలం రహీంఖాన్ గూడ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ హనుమంతరావు పరిశీలించడం జరిగింది. గ్రామంలో మొత్తం ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాలు జరుగుతున్నాయి,

# నీటి ఉధృతి ఉన్నప్పుడు, నీటి లోతు ఉన్నప్పుడు నదిలోకి దిగవద్దు

## యువత సెల్ఫీలు, రీల్స్ అంటూ ప్రమాదాలకు గురికావద్దు.

*సూర్యాపేట ఆగస్టు 08 ప్రభాతవార్త:*

వర్షాకాలం సందర్భంగా ప్రాజెక్టులు, వంతెనల వద్ద పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ , అన్నారు. ఈరోజు సూర్యాపేట రూరల్ పరిది లో మూసి నది ప్రవాహం పరిశీలించారు. భీమవరం గ్రామం వద్ద వంతెన ను పరిశీలించారు. పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రమాద హెచ్చరిక సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజలు అధికారుల సూచనలు పాటించాలని కోరారు. ప్రవహించే నీటిలోకి ఎవ్వరూ వెళ్ళవద్దు అన్నారు. చేపల వేటకు వెళ్ళరాదు అని కోరారు, యువత సెల్ఫీలు అంటూ విషాదం చేసుకోవద్దు అని అన్నారు. సూర్యాపేట రూరల్ పరిది, పెనపహాడ్ పరిది, నేరేడుచర్ల, పాలకవీడు పరిది మూసి పరివాహక ప్రాంతాలు ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నాము అన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ గేట్లు ఎత్తడం వల్ల కృష్ణా



నదిలో నీటి ఉధృతి అధికంగా ఉన్నది కావున నాటుపడువలు వెళ్ళవద్దు, నదిలోకి దిగవద్దు అన్నారు. అత్యవసర సమయాల్లో పోలీసు సేవలను సద్వినియోగం చేసుకోవాలని డయల్ 100, జిల్లా సెప్షల్ బ్రాంచ్ 8712686026 కు ఫోన్ చేయాలని అని కోరారు. మూసి సందర్శించిన ఎస్పీ వెంట సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్న కుమార్, స్థానిక

# డ్రగ్స్, మత్తు పదార్థాల ద్వారా యువత జీవితాలను నాశనం చేసుకోవద్దు

## .ఆగస్టు 13 న విద్యార్థులచే డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించాలి. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

.సూర్యాపేట ఆగస్టు 08, ప్రభాతవార్త: యువతకు చాలా భవిష్యత్ ఉందని, మత్తు ముందుకు బానిస కావోద్దని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్లో యన్ కా ర్డ్, నషా ముక్త్ భారత్ అభియాన్ పై జిల్లా ఎస్పి కే. నరసింహ తో కలిసి జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. గత జూన్ 26 న అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం రోజు పెద్ద ఎత్తున అధికారులు, విద్యార్థులు, డాక్టర్లు, అన్ని రంగాలకి చెందిన వ్యక్తుల ద్వారా ర్యాలీ నిర్వహించి డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలను ప్రజలకి విజయవంతంగా తెలియజేశామని కలెక్టర్ తెలిపారు. డ్రగ్స్, మత్తు పదార్థాల వల్ల విద్యార్థుల జీవితాలు ఎలా పాడవుతున్నాయో తెలియజేసేలా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని, మెడికల్ షాపులలో డ్రగ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు చేపట్టాలని, ఎక్సైజ్ అధికారులు గుడుంబా, సారా, కల్తీ మద్యాన్ని నిర్మూలించాలని, జిల్లా విద్యాశాఖ అధికారి, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ,పోలీస్, రెవెన్యూ, మహిళా శిశు సంక్షేమ ,వైద్యశాఖలు సమన్వయం తో పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్లలో, హాస్టల్స్ లో, కస్తూర్బా గాంధీ విద్యాలయం లలో ప ప్రతి బుధవారం విద్యార్థుల భవిష్యత్తుపై, మహిళా సంరక్షణపై, వారి ఆరోగ్యం పై సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. ఆగస్టు 13న యాంటీ డ్రగ్స్ పై పాఠశాలలు, కళాశాలలు యూనివర్సిటీలలో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన పై శ్రద్ధ పెట్టాలని, అదేవిధంగా అన్ని శాఖలు సమన్వయంతో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ కె. నరసింహ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు అన్ని శాఖలు సహకరించాలని, రాష్ట్రంలోనే మత్తు పదార్థాలు, డ్రగ్స్ ఎక్కువ మొత్తంలో సూర్యాపేటలోనే పట్టుకున్నామని, పోలీస్ శాఖ ఎక్కడకార్యక్రమాలు, నిర్వహించిన మత్తు పదార్థాలు, డ్రగ్స్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఇప్పటికే జిల్లాలో 94 కేజీల గంజాయి పట్టుకున్నామని ,యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, గంజాయి ,మత్తు పదార్థాలు లాంటి చెడు వ్యసనాలకి అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. పాఠశాలలు ,కాలేజీలలో నిఘా పెట్టాలని, అలాగే విద్యార్థులు, టీచర్లతో ఆంటీ డ్రగ్ కమిటీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇటీవల కాలంలో మత్తు పదార్థాలు ఈ సిగరెట్స్, చాక్లెట్స్, లిక్విడ్ రూపంలో, అలాగే అల్ప్రాజులుం టాబ్లెట్స్ రూపంలో, సరఫరా చేస్తున్నారని ఇటువంటి సమాచారం ఎవరికైనా తెలిస్తే పోలీస్ శాఖ ను సంప్రదించాలని అన్నారు. నకిలీ లిక్కర్, నల్ల బెల్లం, పట్టిక, అల్ప్రాజులం టాబ్లెట్స్ లాంటివి ఉపయోగించటం వల్ల మనుషులు మరణించడానికి కారణాలు అవుతున్నాయని, అలాంటి వాటికి జిల్లాలో ఆస్కారం లేదని, మత్తు పదార్థాలపై ఉక్కు పాదం మోపుతామని ఎస్పీ హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. రాంబాబు డి ఎఫ్ ఓ సతీష్ కుమార్, డి ఆర్ డి ఏ పిడి వి.వి. అప్పారావు, సంక్షేమ అధికారులు దయానంద రాణి, శంకర్ నాయక్, అబ్కారి సూపరింటీండెంట్ లక్ష్మా నాయక్, ఆర్ డి ఓ వేణుమాధవ్, డి పి ఓ యాదగిరి, డ్రగ్ ఇన్స్ పెక్టర్ సురేందర్, సూపరిటీడెంట్ శ్రీనివాస రాజు అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# యువత అన్ని రంగాల్లో రాణించాలి

*సూర్యాపేట టౌన్, ఆగస్టు 08, ప్రభాతవార్త*



:ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువత అన్ని రంగాల్లోనూ రాణించాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి లు అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రం గండూరి బ్రదర్స్ సమీపంలో సుప్రీమ్ కిడ్స్, మెన్స్ వేర్ బట్టల షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతరం నిరుత్సాహపడకుండా అన్ని రంగాల్లోనూ ప్రగతిని, ప్రతిభను చాటి ముందుకు సాగాలని తెలిపారు. ఓటమికి భయపడి వెనుకడుగు వేయవద్దని ధైర్యంతో మందడుగు వేయాలన్నారు. తమ ప్రతి అడుగు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. అనంతరం షాపు నిర్వాహకులు అతిధులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, దండు మైసమ్మ తల్లి దేవాలయ కమిటీ చైర్మన్ తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి, నాగుల వాసు, జావిద్ బెగ్, పందిరి మల్లేష్, బొజ్జ సంజయ్, నిర్వాహకులు మురుగన్ నంద రమ్య, మణికంఠ, సెల్వి, కృష్ణ, రాంబాబు, భాను ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకులకు వరుస సెలవులు ఉన్నందున సైబర్ మోసగాళ్ళ నుండి అప్రమత్తంగా ఉండాలి

## ఆశకలిగించే బ్లూ లింక్స్, ఫైల్స్ అనుసరించవద్దు..

### కె.నరసింహ , ఎస్పి సూర్యాపేట జిల్లా.

*సూర్యాపేట, ఆగస్టు 08, ప్రభాతవార్త:*



బ్యాంక్ లకు వరుసగా పండగ సెలవులు ఉన్న సందర్భంగా సైబర్ మోసగాల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ నరసింహ తెలిపారు. పండగల బహుమతులు అంటూ స్పెషల్ ఆఫర్స్ అంటూ ఏమైనా బ్లూ లింక్స్ వచ్చిన, మెసేజ్ లు వచ్చిన అలాంటి వాటిని అనుసరించవద్దు, అప రిచితులు డబ్బులు అడిగి స్పందించవద్దు అని ఎస్పి గారు కోరారు. ఎవరైనా సైబర్ మోసగాళ్ల వల్ల ఆర్థిక నష్టానికి గురైతే వెంటనే 1930 కి పిర్యాదు చేయాలి అని అన్నారు. సైబర్ నేరగాళ్ల బారిన పడి మోసపోయారా, మీ డబ్బును పోగొట్టుకున్నారా? అయితే వెంటనే 1930కు కాల్ చేయాలని వెబ్సైట్లో ఫిర్యాదును నమోదు చేస్తే మీ డబ్బును తిరిగి పొందే ఆస్కారం ఉంటుందన్నారు.

# కలకలలాడుతున్న పెద్ద చెరువు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 8*



నార్కెట్పల్లి పెద్దచెరువులోకి బ్రాహ్మణ వెల్లంల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి నీరు వచ్చి చేరడంతో చెరువు జలకళతో కలకలలాడుతున్నది. చెరువు శోభను పరిశీలించిన మండల మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ మరియు నాయకులు దుబ్బాక శ్రీధర్ ,మేడబోయిన రాంబాబు, తెలుసూరి నరసింహ, మట్టపల్లి నాగరాజు, ముక్కెర మహేష్ ,మాదాసు నరసింహ, కొమ్మనబోయిన రాజు, శివరాం, నడింపల్లి నరేష్ ,దూదిమెట్ల వెంకటేశ్వర్లు, నడింపల్లి మహేష్ ఆనందోత్సాహాలను వ్యక్తం చేశారు.